తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
19 ఆగస్టు 2026




## వనపర్తి కాంగ్రెస్‌లో ముదిరిన విభేదాలు

- ఎమ్మెల్యే మేఘారెడ్డి - ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి మధ్య తీవ్ర విమర్శలు, ప్రతి విమర్శలు
- గాంధీభవన్‌కు చేరిన పంచాయతీ.. చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వర్గం ఫిర్యాదు

**వనపర్తి బ్యూరో, ఆగస్టు 18 (జనంసాక్షి):** వనపర్తి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జి. చిన్నారెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. ఒకరిపై ఒకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకోవడంతో వివాదం గాంధీభవన్‌కు చేరింది. పార్టీపై, నాయకత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ చిన్నారెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి వర్గం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు ఫిర్యాదు చేసింది.

**టికెట్ మార్పుపై చిన్నారెడ్డి ఆరోపణలు...**

గోపాల్‌పేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చిన్నారెడ్డి పార్టీ నాయకులతో మాట్లాడినట్లు చెబుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వివాదం ముదిరింది. తనకు తొలుత కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించినప్పటికీ చివరి నిమిషంలో మార్చారని, డబ్బులకు ఆశపడి తన టికెట్‌ను పక్కన పెట్టారని చిన్నారెడ్డి ఆరోపించినట్లు ప్రచారం జరుగుతోంది.

తన 48 ఏళ్ల రాజకీయ జీవితాన్ని ఒక్క నిర్ణయంతో దెబ్బతీశారని, తాను ఏడుసార్లు ఎన్నికల్లో పోటీ చేసి మూడుసార్లు విజయం సాధించానని ఆయన పేర్కొన్నట్లు తెలుస్తోంది. తనకు టికెట్ ఇచ్చి ఉంటే ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిని అయ్యేవాడినని, వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందేదని వ్యాఖ్యానించినట్లు సమాచారం.

**'మేఘారెడ్డి డబ్బులు ఇచ్చి టికెట్ కొనుక్కున్నారు'...**

మేఘారెడ్డి డబ్బులు ఇచ్చి కాంగ్రెస్ టికెట్ దక్కించుకున్నారని చిన్నా రెడ్డి ఆరోపించినట్లు ప్రచారం జరుగుతోంది. అలాగే నియోజక వర్గంలో అభివృద్ధి పనులు నిలిచిపోవడం, కాంట్రాక్టుల విషయం లోనూ ఎమ్మెల్యేపై ఆయన ఆరోపణలు చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత వర్గాల అధికారిక స్పందన అవసరం ఉంది.

**చిన్నారెడ్డి వ్యాఖ్యలపై మేఘారెడ్డి తీవ్ర ఆగ్రహం...**

చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తీవ్రంగా ఖండించారు. తాను కాంగ్రెస్ కార్యకర్తల నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని, తన వద్ద ఉన్న డబ్బును కార్యకర్తల కోసం ఖర్చు చేస్తున్నానని స్పష్టం చేశారు.

ఎనిమిదిసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా అవకాశం పొందిన చిన్నారెడ్డి.. ఈ తొమ్మిది అవకాశాలకూ డబ్బులు ఇచ్చి టికెట్లు తెచ్చుకున్నారా? అని మేఘారెడ్డి ప్రశ్నించారు. *మిగతా 15లో..*

## ఆత్మకూర్ అభివృద్ధికి రూ.15 కోట్లు మంజూరు

- నేడు సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు భూమిపూజ

**ఆత్మకూర్,ఆగస్టు 18 (జనంసాక్షి):** గౌరవనీయులు, మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ఆత్మకూర్ పట్టణ అభివృద్ధిలో భాగంగా రూ.15 కోట్ల నిధులు మంజూ రయ్యాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎన్. నాగేశ్వర్, పట్టణ అధ్యక్షులు సి. శ్రీనివాసులు తెలిపారు. ఈ నిధులతో చేపట్టే సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ పనులకు భూమిపూజ కార్యక్రమం రేపు బుధవారం, ఆగస్టు 19, 2026 ఉదయం 10:00 గంటలకు 10వ వార్డులోని పెద్దమ్మ గుడి వద్ద నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, మున్సిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచులు, వార్డు మెంబర్లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, NAUI నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని వారు కోరారు,

## ముడుమాల్ నిలువురాళ్లకు ప్రపంచ వారసత్వ గుర్తింపునకు కీలక అడుగు



**కృష్ణ, ఆగస్టు 18 (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కృష్ణ మండలం ముడుమాల్‌లోని విశిష్ట మెగాలిథిక్ మెన్హిర్స్ ప్రదేశాన్ని ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) అధి కారులు మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. యునె స్కో ప్రపంచ వారసత్వ జాబితా లో చోటు కల్పించే ప్రక్రియలో ఇది కీలక ముందడుగని అధి కారులు తెలిపారు. తెలంగాణ వారసత్వ శాఖ, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్, పురావస్తు నిపుణులు సంయుక్తంగా మెన్హిర్లు, స్టోన్ సర్కిల్స్, మెగాలిథిక్ సమాధులు, భారీ శిలలు, వాటి అమరికలను పరిశీలించారు. ఏఎస్ఐ హైదరాబాద్ సర్కిల్ అధికారులు డా. నిహిల్ దాస్, డా. రోహిణి పాండే అంబేకర్ మాట్లాడుతూ ముడుమాల్ ఇప్పటికే యునెస్కో తాత్కాలిక జాబితాలో ఉందని, అరుదైన ఖగోళ, సూర్యగమన సంబంధిత అంశాలు ప్రత్యేకతను చాటుతున్నాయని తెలిపారు. సహజ స్వరూపాన్ని కాపాడుతూ సంరక్షణ చేపట్టాలని, వాహనాల వినియోగాన్ని పరిమితం చేయాలని డా. రోహిణి సూచించారు. దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ ప్రొఫెసర్ మణికొండ వేదకుమార్ మాట్లాడుతూ ప్రపంచ వారసత్వ గుర్తింపు ప్రక్రియలో ఈ పరిశీలన కీలక దశ అన్నారు. ముడుమాల్‌ను పర్యావరణహిత వారసత్వ పార్కుగా అభివృద్ధి చేసే అవకాశాలున్నాయని తెలిపారు.

## గాజులపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆకస్మిక తనిఖీ

- రికార్డుల నిర్వహణలో లోపాలు, నిధుల దుర్వినియోగం గుర్తింపు
- పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్‌కు ఆదేశం

**మహబూబ్‌నగర్ బ్యూరో ఆగస్ట్ 18(జనంసాక్షి):** మహబూబ్‌నగర్ రూరల్ మండలం గాజులపేట గ్రామపంచాయతీ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించిన కలెక్టర్, గ్రామపంచాయతీ తీర్మానం లేకుండానే నిధులు వినియోగించినట్లు గుర్తించారు. అలాగే, పంచాయతీ కార్యదర్శి చూపించిన కొన్ని తీర్మానాలు నకిలీవిగా ఉన్నట్లు పరిశీలనలో తేలింది. రికార్డుల నిర్వహణకు సంబంధించిన పత్రాలు కూడా సక్రమంగా లేవని కలెక్టర్ గుర్తించారు. దీంతో గాజులపేట







పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామపంచాయతీ నిధుల వినియోగం, రికార్డుల నిర్వహణలో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దోమల నివారణ కోసం వినియోగించే ఫాగింగ్ మిషన్ల వివరాలు, వాటి సంఖ్య, నిర్వహణకు సంబంధించిన రిజిస్టర్లను కూడా ఆమె పరిశీలించారు. అనంతరం గాజులపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. అక్షయపాత్ర ద్వారా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం 10వ తరగతి గదిని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ప్రస్తుతం ఏ పాఠ్యాంశం జరుగుతోందని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బయాలజీ చదువుతున్నామని తెలపగా, చదువు ఎలా సాగుతోంది, ఉపాధ్యాయులు పాఠాలను బాగా బోధిస్తున్నారా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు. పాఠశాలలో విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, లైట్లు అందుబాటులో ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి తరగతి గదిలో ఫ్యాన్లు, లైట్లు తప్పనిసరిగా ఉండేలా చూడాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నాణ్యమైన విద్య అందించాలని పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.

**అనుమతులు లేకుండా మద్యం తరలిస్తున్న వాహనం సీజ్‌కు ఆదేశం...**

గ్రామంలో పర్యటిస్తున్న సమయంలో అనుమతులు లేకుండా మద్యం తరలిస్తున్న వాహనాన్ని కలెక్టర్ గుర్తించారు. గ్రామంలోని బెల్ట్‌షాపులకు అనధికారికంగా మద్యం విక్రయిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. దీంతో ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, వాహనాన్ని స్వాధీనం చేసుకోవాలని సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే, అక్రమ మద్యం విక్రయాలకు సంబంధించి బాధ్యులైన వారి లైసెన్స్ రద్దుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో మహబూబ్‌నగర్ రూరల్ తహసీల్దార్, ఎం.పి.డి.ఓ, ఎం.పి.ఓ తదితర అధికారులు పాల్గొన్నారు.

## కోహిర్‌లో ఎస్ఎస్ ఆన్‌లైన్ సర్వీస్ ప్రారంభం



**కోహిర్, ఆగస్టు 18(జనం సాక్షి):** సంగారెడ్డి జిల్లా కోహిర్ మండల కేంద్రంలో ఎస్ఎస్ ఆన్‌లైన్ సర్వీస్ కేంద్రం సోమవారం ప్రారంభమైంది. కోహిర్ మండల తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. జిల్లాల శివకుమార్ ఆధ్వర్యంలో ఈ కేంద్రం నిర్వహించనున్నారు.

స్థానిక ప్రజలకు వివిధ రకాల ఆన్‌లైన్ సేవలను వేగంగా, సులభంగా అందుబాటులోకి తీసుకురావడమే కేంద్రం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన పలు సేవలను సమీపంలోనే పొందే అవకాశం ఉండడంతో మండల కేంద్ర ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు దూర ప్రాంతాలకు వెళ్లే ఇబ్బంది తప్పి, సమయం ఆదా అవుతుందని పేర్కొన్నారు.

ఆన్‌లైన్ కేంద్రం ద్వారా అందుబాటులో ఉండే సేవలను స్థానిక ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పత్రికా విలేకరులు సుధాకర్, అనిల్, అశోక్‌తో పాటు కొత్తూరు బాల్‌రాజ్, మహేష్‌కుమార్, మహేందర్, నవీన్‌కుమార్, సుమన్, సన్నీబాయ్ తదితరులు పాల్గొన్నారు.

## కోహీర్ మండల అభివృద్ధి సమావేశం.. అంతంతమాత్రమే!

- ముఖ్య అధికారులు రాలేదు.. సమస్యలకు సమాధానాలు కరువయ్యాయి
- సమీక్షకు డుమ్మా.. మండల అభివృద్ధి ఎలా?

**కోహీర్, ఆగస్టు18(జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా కోహీర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మండల అభివృద్ధి సమీక్షా సమావేశం అంతంతమాత్రంగానే సాగింది. సమావేశానికి ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు ఆశించిన స్థాయిలో హాజరుకాకపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

మండలంలోని స్థానిక సమస్యలను సమర్థవంతంగా చర్చించి పరిష్కార మార్గాలను చూపాల్సిన కీలక సమావేశానికి ప్రజాప్రతినిధులు పెద్దగా ఆసక్తి చూపకపోవడం గ్రామ ప్రజల్లో నిరాశకు కారణమైంది. వివిధ శాఖలకు చెందిన ముఖ్య అధికారులు సైతం సమావేశానికి గైర్హాజరై, తమ స్థానంలో కింది స్థాయి సిబ్బందిని పంపడంపై విమర్శలు వ్యక్తమయ్యాయి. సమావేశానికి హాజరైన కొద్దిమంది అధికారులు తమ శాఖల పరిధిలో ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల వివరాలను సభకు వివరించారు. ప్రభుత్వం కేటాయించిన నిధులు, చేపట్టిన పనులు, వాటి వ్యయ వివరాలను వెల్లడించారు.

సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు తమ గ్రామాల్లో నెలకొన్న తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, వ్యవసాయం, వైద్యం, పారిశుధ్యం, మిషన్ భగీరథ తదితర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వివరణ కోరారు. అయితే సంబంధిత ముఖ్య అధికారులు లేకపోవడంతో పలు సమస్యలకు తగిన స్పష్టత లభించలేదని వారు అసహనం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధుల ఉదాసీనతతో మండలంలో అభివృద్ధి పనులు మందకొడిగా సాగుతున్నాయని



ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిధులు కేటాయిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లేకపోవడంతో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగడం లేదని ఆరోపిస్తున్నారు.

ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి మండలస్థాయి సమీక్షా సమావేశాలకు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్రజా సమస్యలకు ప్రాధాన్యం ఇచ్చి మండల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని కోహీర్ మండల ప్రజలు కోరుతున్నారు.

## కొండపాక మండల
## సమీకృత భవనం ముందు గ్రామపంచాయతీ కార్మికుల నిరాహార దీక్ష

**కొండపాక, ఆగస్టు 18 (జనంసాక్షి):** కొండపాక మండల సమీకృత భవనం ముందు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని కార్మికులకు గత ప్రభుత్వం ఇచ్చినటువంటి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే నిలుపుకోవాలని కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు కార్మికుల బ్యాంకు ఖాతాలో వేయాలని అమ్ముల బాల్ నర్సయ్య డిమాండ్ చేశారు. కొండపాక సమీకృత మండల కార్యాలయ భవన సముదాయం వద్ద గ్రామపంచాయతీ కార్మికులు ఒక్కరోజు దీక్ష సందర్భంగా గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) బాల్ నర్సయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలను గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించి .జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా సర్పంచ్ ల మాటలు విని అధికారులు సిబ్బందిని ఇబ్బందులకు గురించేస్తున్నరని అన్నారు. కరోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పంచాయతీ సిబ్బంది అందరిని పర్మినెంట్ చేసి కనీస వేతనం 26,000 వెంటనే అమలు చేయాలని.ప్రమాదం జరిగి మరణించిన సిబ్బందికి 20 లక్షల నష్టపరిహారం కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కార్మికులందరికీ 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని. మరణించిన కార్మికుల దహన సంస్కారాలకు కనీసం 30 వేల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈనెల 24 25 26 తేదీలలో జిల్లా కలెక్టరేట్ ముందు నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆరుట్ల నర్సింలు కోశాధికారి జాలిగామ ప్రభాకర్ మండల నాయకులు పల్లె శ్రీనివాస్ గజ్జ నవీన్ ముడిగే ఆంజనేయులు ఆకారం రవి గజ్జి నరసింహులు దెబ్బేట సుధాకర్ గౌడుగు నారాయణ తలపాక లక్ష్మి దున్నమనేమ్మ పిల్లి లక్ష్మి మల్లవ్వ నరసవ్వ మండలంలోని గ్రామాలలోని కార్మికులందరూ పాల్గొన్నారు.

## పాఠశాల,అంగన్వాడీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

- నంగునూరు మండల స్పెషల్ ఆఫీసర్ శివరంజని
- విద్యార్థులకు,చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి





**నంగునూరు, ఆగస్టు 18(జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాల,అంగన్వాడి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ప్రతి ఒక్క వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు, చిన్నారులకు నాణ్యమైన పౌష్టికమైన ఆహారం అందించాలని మండల స్పెషల్ ఆఫీసర్ శివరంజని సూచించారు. మంగళవారం రోజు మండల పరిధిలోని పా లమాకుల గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో, బాలుర వసతిగృహం లో, ప్రైమరీ స్కూల్ అంగన్వాడి సెంటర్లను, సందర్శించి పరిసరలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఓజాలు, ఎంపీఓ పంచాయతీ సెక్రెటరీ హాస్టల్ వార్డెన్, ఏఎన్ఎం, ఆశాలు అంగన్వాడి టీచర్లు,హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బహుజనుల
## ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న

- సింగిల్ విండో డైరెక్టర్: మట్ట వెంకటయ్య గౌడ్



**వెల్దండ, ఆగస్టు 18 (జనంసాక్షి):** బహుజనుల ధీరత్వానికి, ఆత్మగౌరవానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని వెల్దండ సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, గీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు మట్ట మదన్ గౌడ్ లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని వెల్దండ బస్టాండ్ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. సాధారణ కుటుంబంలో పుట్టి, తెలంగాణలో మొట్టమొదటి బహుజన రాజ్య స్థాపనకు కృషిచేసిన బహుజన యుద్ధ వీరుడు పాపన్న అని ఆయన సేవలను కొనియాడారు. పాపన్న గౌడ్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మట్ట విష్ణు గౌడ్, భరత్ గౌడ్, శ్రీను గౌడ్, సామెల్, జంగయ్య, తిరుపతి రెడ్డి, లక్ష్మణస్వామి వివిధ ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నీటి కుంటలతో సాగుకు భరోసా... భూగర్భ జలాల పెంపునకు దోహదం



**చిన్నంబావి, ఆగస్టు 18 (జనంసాక్షి):** వ్యవసాయంలో నీటి కొరతను అధిగమించడంతో పాటు వర్షపు నీటిని సమర్థవంతంగా ఒడిసిపట్టేందుకు రైతులు తమ పొలాల్లో నీటి కుంటలను ఏర్పాటు చేసుకోవాలని ప్రజాపాలన ప్రాజెక్టు అధికారి పద్మ సూచించారు. నీటి సంరక్షణకు రైతులు ప్రాధాన్యతనిస్తే పంటల సాగులో ఎదురయ్యే నీటి సమస్యలను కొంతవరకు అధిగమించవచ్చని ఆమె పేర్కొన్నారు. మండల పరిధిలోని బెక్కెం గ్రామంలో రైతు శివయ్య తన పంట పొలంలో ఏర్పాటు చేసుకున్న 12 మీటర్ల పొడవు, 12 మీటర్ల వెడల్పు కలిగిన నీటి కుంటను ప్రజాపాలన ప్రాజెక్టు అధికారి పద్మ, జిల్లా ప్రత్యేక అధికారి రఘునాథ్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. కుంట నిర్మాణం, అందులో నిల్వ అయ్యే నీటి పరిమాణం, పంటలకు నీటిని వినియోగించే విధానం తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ.. వర్షాకాలంలో కురిసే ప్రతి చుక్క నీటిని సద్వినియోగం చేసుకునేలా రైతులు చర్యలు చేపట్టాలని సూచించారు. పొలాల్లో నీటి కుంటలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకుని పంటలకు అవసరమైన సమయంలో వినియోగించుకోవచ్చన్నారు. ముఖ్యంగా వర్షాలు ఆలస్యమైనప్పుడు లేదా వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు ఈ నీటి కుంటలు రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. నీటి కుంటల్లో నిల్వ చేసిన నీటిని అత్యవసర సమయంలో పంటలకు అందించడం ద్వారా పంటలను ఎండిపోకుండా కాపాడుకోవచ్చని, తద్వారా పంట దిగుబడులను మెరుగుపరుచుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. అంతేకాకుండా నీరు భూమిలోకి ఇంకడం వల్ల భూగర్భ జలాల మట్టం పెరిగి బోర్లు, బావుల్లో నీటి లభ్యత మెరుగుపడే అవకాశం ఉందన్నారు. నీటి కుంటలను కేవలం పంటల సాగుకే కాకుండా ఆకుకూరలు, కూరగాయలు, ఇతర స్వల్పకాలిక పంటల సాగుకు కూడా వినియోగించుకోవచ్చని రైతులకు వివరించారు. రైతులు తమ పొలాల్లో నీటి వనరులను అభివృద్ధి చేసుకోవడంతో పాటు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, ఉపాధి హామీ తదితర కార్యక్రమాల ద్వారా చేపట్టే నీటి సంరక్షణ పనులను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. నీటి సంరక్షణతోనే భవిష్యత్‌లో వ్యవసాయానికి స్థిరమైన భరోసా లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రత్యేక అధికారి రఘునాథ్ రెడ్డి, ఎంపీడీవో ఆదర్శ్ గౌడ్, ఏపీఓ ధనుంజయ రాజు, ఎంపీఓ రామస్వామి, గ్రామ కార్యదర్శి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి తొలి బోనం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి బ్యూరో, ఆగస్టు 18 (జనంసాక్షి):** వనపర్తి పట్టణంలోని వల్లభ్‌నగర్‌లో బీఆర్ఎస్ నాయకుడు సబ్బిరెడ్డి యుగేందర్ రెడ్డి స్వగృహం నుంచి పోచమ్మ దేవాలయానికి పోచమ్మ తల్లి తొలి బోనం సమర్పించే కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్బిరెడ్డి యుగేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు సమర్పిస్తున్న పోచమ్మ తల్లి తొలి బోనాన్ని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేకంగా నమస్కరించారు. బోనాల పండుగ సందర్భంగా సబ్బిరెడ్డి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో వనపర్తి పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యా లతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో, సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీధర్, కాగితాల లక్ష్మీనారాయణ, నాగన్న యాదవ్, సూర్యవంశం గిరి, గౌడ నాయక్, చిట్యాల రాము, బీఆర్ఎస్ నాయకులు, సబ్బిరెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## హవేలి ఘనాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ వార్షిక తనిఖీ

- సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలి
- రౌడీషీటర్లు, సస్పెక్ట్‌లపై నిరంతర నిఘా సీసీ కెమెరాల ఏర్పాటు
- బీట్ వ్యవస్థను బలోపేతం చేయాలి
- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్

**హవేలి ఘనపూర్ మండలం, ఆగస్టు 18 (జనంసాక్షి):** వార్షిక తనిఖీల్లో భాగంగా మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మంగళవారం హవేలి ఘనాపూర్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది కిట్‌ను పరిశీలించిన ఎస్పీ.. స్టేషన్ నిర్వహణ, నేరాల దర్యాప్తు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరు, పెండింగ్ కేసుల పురోగతిని సమీక్షించారు. ఎఫ్ఐఆర్‌ల నమోదు, స్టేషన్ డైరీలు, రౌడీ, సస్పెక్ట్ షీట్లు, బీట్ బుక్స్, సీజ్ ప్రాపర్టీ రికార్డులు, వారెంట్ల అమలు, సీసీటీఎన్ఎస్, ఈ-సాక్ష్య నమోదు తదితర అంశాలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల పెండెన్సీ లేకుండా రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ సక్రమంగా నిర్వహించాలని సూచించారు. బాధితులకు త్వరిత గతిన న్యాయం అందేలా నాణ్యమైన, పారదర్శకమైన దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను ఓర్పుతో విని, చట్టపరమైన సహాయం అందించాలని ఎస్పీ సూచించారు. వ్యాపార సంస్థలు, దుకాణాల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహించాలని, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్లు తమ పరిధిలోని గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై ప్రతి గ్రామంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. యువత డ్రగ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్‌ల కదలికలపై నిరంతర నిఘా కొనసాగించాలని, నేరాల నియంత్రణకు బీట్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని



ఎస్పీ ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం స్టేషన్ సిబ్బందితో సమావేశమైన ఎస్పీ.. విధుల నిర్వహణతో పాటు సిబ్బంది వ్యక్తిగత సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. పోలీసు సిబ్బంది క్రమశిక్షణ, ఆరోగ్యం, సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్, సీఐలు కృష్ణమూర్తి, సందీప్‌రెడ్డి, ఎస్ఐ సత్యనారాయణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన గొప్ప యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్



**వనపర్తి బ్యూరో ఆగస్టు 18 (జనంసాక్షి):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు, పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ వినోద్ కుమార్‌తో కలిసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటానికి ప్రతీకగా నిలిచారని అన్నారు. సామాన్య కుటుంబం నుంచి ఎదిగి ప్రజల హక్కులు, స్వేచ్ఛ కోసం పోరాడిన గొప్ప యోధుడిగా చరిత్రలో ఆయనకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ ప్రజల్లో ఐక్యత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. తన ధైర్యం, నాయకత్వ లక్షణాలు, ప్రజా సంక్షేమం పట్ల అంకిత భావంతో నాటి సమాజానికి స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. అన్యాయాన్ని ఎదిరించి, ఆత్మగౌరవం కోసం పోరాడిన సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమన్నారు. ఆయన చూపిన ధైర్యం, సమానత్వం, ఆత్మగౌరవం వంటి విలువలను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు, పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అదనపు కలెక్టర్ అన్నారు. ఆయన జీవిత చరిత్ర, సమాజానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న జీవితంపై సామాజిక చైతన్య కళాకారుడు రాజారాం ప్రకాష్ పాడిన పాటలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఇంచార్జి బీసీ సంక్షేమ శాఖ అధికారి మధు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మహనీయుల ఉత్సవ కమిటీ నాయకులు గంధం నాగరాజు, వెంకటేష్, గౌడ సంఘం నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్త యాప్‌తో యూరియా బుకింగ్‌లో రైతులకు ఇబ్బందులు

- సాంకేతిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం: ఏఓ శ్వేతకుమారి



**కొల్చారం, ఆగస్టు 18 (జనంసాక్షి):** కొత్తగా అందుబాటులోకి వచ్చిన యాప్ ద్వారా యూరియా బుకింగ్‌లో రైతులకు ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని కొల్చారం మండల వ్యవసాయ అధికారి శ్వేతకుమారి తెలిపారు. మంగళవారం రంగంపేటలోని మన గ్రోమోర్ కేంద్రం వద్ద అదనపు యూరియా బుకింగ్ కోసం ఎదురుచూస్తున్న రైతులతో ఆమె చర్చించారు. యాప్‌లో సాంకేతిక కారణాల వల్ల బుకింగ్ ప్రక్రియలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని రైతులు ఏఓ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని శ్వేతకుమారి హామీ ఇచ్చారు. రైతులు ఆందోళన చెందవద్దని, యూరియా సరఫరా విషయంలో అవసరమైన చర్యలు చేపడతామని ఆమె సూచించారు.

## ఉపాధ్యాయ సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం తగదు

- తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీధర్ రెడ్డి



**మల్దకల్, ఆగస్టు18 (జనంసాక్షి):** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మల్దకల్ మండల కేంద్రంలోని మంగళవారం పెద్దపల్లి, పాల్వాయి, ఎల్కూరు, తాటికుంట, మల్లెందొడ్డి, మల్దకల్, అమరవాయి, బిజ్వారం పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పిఆర్సిని వెంటనే ప్రకటించి పెండింగ్లో ఉన్న ఆరు డిఏలతో సహా పెండింగ్ బిల్లును వెంటనే సత్వరం పరిష్కారం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. వార్షిక ప్రమోషన్ క్యాలెండర్ ను విడుదల చేయాలి కోరారు. సిపిఎస్ ను రద్దు చేయాలి. 190 జీవోనువిద్యాశాఖలో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, సహ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, తపస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, చంద్రశేఖర్, మల్లేష్ సుంకన్నతో పాటు వెంకటేష్, రవి, రాము, సురేష్, ప్రవీణ్ లక్ష్మీనారాయణ, రాఘవేంద్ర, తిమ్మప్ప, రత్నాకర్ రెడ్డి, శంకర్, మల్లప్ప, మురళి పాల్గొన్నారు.


## ప్రేమ్ ఫర్టిలైజర్' యాప్‌లో సాంకేతిక లోపాలు... అయోమయంలో రైతన్నలు!

- ప్రభుత్వం,వ్యవసాయ అధికారులు స్పందించి తక్షణమే యప్ సేవలు సులభతరం చేయాలి
- లేనిపక్షంలో పంపిణీ కేంద్రాల ద్వారా ఎరువుల అందించాలి

**నంగునూరు, ఆగస్టు 18(జనంసాక్షి):** సాగు కాలంలో ఎరువులు, పురుగుమందుల కొనుగోలును సులభతరం చేసేందుకు తీసుకొచ్చిన 'ప్రేమ్ ఫర్టిలైజర్'యాప్ సేవలు సరిగ్గా అందక అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యాప్‌లో వరుసగా తలెత్తుతున్న సాంకేతిక సమస్యల వల్ల బుకింగ్‌లు నిలిచిపోతుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ముఖ్యమైన ఇబ్బందులు:**

**సర్వర్ డౌన్ సమస్య:** యాప్‌ను ఓపెన్ చేసిన వెంటనే "సర్వర్ బిజీ" అని రావడం, లేదా స్క్రీన్ నిలిచిపోవడం నిత్యకృత్యంగా మారింది. డిజిటల్ చెల్లింపులు చేసే సమయంలో ఖాతా నుంచి డబ్బులు కట్ అవుతున్నప్పటికీ, ఆర్డర్ కన్ఫర్మ్ కావడం లేదని పలువురు రైతులు వాపోతున్నారు.




**స్టాక్ వివరాల్లో తప్పులు:** యాప్‌లో స్టాక్ ఉన్నట్లు చూపిస్తున్నప్పటికీ, ఆర్డర్ బుక్ చేశాక "స్టాక్ లేదు" అని సందేశాలు వస్తున్నాయని ఆవేదన చెందుతున్నారు. ఎరువుల కోసం యాప్‌లో గంటల తరబడి ప్రయత్నించినా ఫలితం ఉండటం లేదు. సకాలంలో ఎరువులు అందకపోతే పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతుంది.



బాధిత రైతు చల్లారం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ...

ఎరువుల అత్యవసర సమయం కావడంతో అధికారులు తక్షణమే స్పందించి, యాప్‌లోని సాంకేతిక లోపాలను సరిదిద్దాలని లేదా ప్రత్యామ్నాయంగా నేరుగా పంపిణీ కేంద్రాల ద్వారా ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని రైతాంగం విజ్ఞప్తి చేస్తోంది అన్నారు.

# సంగారెడ్డికి పాస్‌పోర్ట్ సేవా కేంద్రం



- ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేర్పు..
- ప్రధాని మోదీ, ఎంపీ రఘునందన్‌రావు చిత్రపటాలకు బిజెపి శ్రేణులు పాలాభిషేకం

**సంగారెడ్డి, ఆగస్టు 18(జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా కేంద్రానికి పాస్‌పోర్ట్ సేవా కేంద్రం, ఆధునిక పార్సెల్ యూనిట్ మంజూరు కావడంతో జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరిందని బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, మెదక్ ఎంపీ రఘునందన్‌రావు చిత్రపటాలకు సంగారెడ్డి హెడ్ పోస్టాఫీస్ వద్ద పాలాభిషేకం నిర్వహించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పవన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పవన్ ముదిరాజ్ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా ప్రజలకు ఎంతోకాలంగా ఉన్న పాస్‌పోర్ట్ సేవా కేంద్రం అవసరాన్ని గుర్తించి, కేంద్ర ప్రభుత్వం ద్వారా సేవా కేంద్రం, ఆధునిక పార్సెల్ యూనిట్ మంజూరు చేయించడంలో ఎంపీ రఘునందన్‌రావు కృషి అభినందనీయమన్నారు. ఎంపీ రఘునందన్‌రావు ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారని పేర్కొన్నారు.

పాస్‌పోర్ట్ సేవా కేంద్రం, ఆధునిక పార్సెల్ యూనిట్‌తో పాటు త్వరలో తత్కాల్ టికెట్ బుకింగ్ కౌంటర్‌ను కూడా ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తానని ఎంపీ హామీ ఇచ్చినట్లు పవన్ ముదిరాజ్ తెలిపారు.

ఈ సదుపాయాలు అందుబాటులోకి రావడంతో జిల్లా ప్రజలు పాస్‌పోర్ట్, పోస్టల్ సేవల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాయికోటి రమేష్, జిల్లా కార్యదర్శులు రవిశంకర్, నాగరాజు, పట్టణ అధ్యక్షుడు వాసు, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అశ్వంత్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సుభాష్ జాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి శ్రీనాథ్, కొర్పోల్ సర్పంచ్ ప్రవీణ్‌రెడ్డి, బీజేపీ నాయకులు గురునాథ్, మోహన్, సాయి, ప్రభుగౌడ్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో వర్షాభావ పరిస్థితులపై రైతులకు అవగాహన

- పేట మండల వ్యవసాయ నాగం కృష్ణ



**పెద్ద శంకరంపేట, ఆగస్టు 18 (జనంసాక్షి):** పెద్ద శంకరంపేటలోని శివాయిపల్లి గ్రామంలో రైతుల పంట పొలాల వద్ద ఎల్‌నినో వర్షాభావ పరిస్థితులపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి, మండల ప్రత్యేక అధికారి ఆదేశానుసారము కార్యక్రమం నిర్వహించబడింది. దీనిలో భాగంగా రైతులు నీరు ఎక్కువగా వినియోగించే పంటలు అనగా వరి ఇతరత్రా పంటలు కాకుండా ప్రత్యామ్నాయ పంటలు వేసుకుంటే నీటి ఆదాతో పాటు అధిక లాభాలు పొందవచ్చుని వివరించడం జరిగింది ఆయిల్ పామ్ పంట దీనికి ప్రత్యేక అనుకూలం కలిగి ఉందని ఆయిల్‌ఫామ్ సాగు చేయడానికి ముగ్గురు రైతులు ముందుకు రావడం జరిగిందనీ వీరికి త్వరలోనే ఆయిల్‌ఫామ్ ప్లాంటేషన్ చేయించడం జరుగుతోందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో శివాయిపల్లి సర్పంచ్ సంతోషి నరేష్ బురుగుపల్లి సర్పంచ్ పెరుమల్ల గౌడ్, మడిశెట్టిపల్లి సర్పంచ్ కుమార్ శివాయపల్లి సెక్రటరీ సవిత విస్తరణ అధికారులు అఖిల్ సమ్రీన్ మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ పాల్గొన్నారు.ద

# పనిచేస్తేనే లక్ష్మి వస్తుంది.. పూజిస్తే రాదు...

- భార్యాభర్తల మధ్య నమ్మకం ఉండాలి
- శ్రీశ్రీ బసవ మహంత స్వామిజి



**జహీరాబాద్, ఆగస్టు18(జనంసాక్షి)**

పూజలు చేస్తే లక్ష్మి రాదు-పూజతో పాటు పనిచేస్తేనే ఇంట్లోకి లక్ష్మి వస్తుందని బసవ మహంత స్వామిజి అన్నారు.శ్రావణమాసాన్ని పురస్కరించుకుని జహీరాబాద్ పట్టణ వీర శైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో బసవా ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న శరణ తత్వ ప్రవచన మహోత్సవాలు ఐదవ రోజు భక్తి శ్రద్ధలతో కొనసాగాయి. ఈ సందర్భంగా పరమ పూజ శ్రీ మ.ని.ప్ర బసవ మహంత స్వామీజీ భక్తులను ఉద్దేశించి మాట్లాడరు. భార్యాభర్తల మధ్య పారిశుధ్య దాంపత్యం ఉండాలన్నారు. ఇద్దరి మధ్య నమ్మకం, తోడు ఉండాలన్నారు. విశ్వగురువు బాసవెశ్వరుని శిష్యులైన లక్కమ్మ-మారయ్యల దాంపత్యం వారి అన్యోన్యత గురించి ఆయన భక్తులకు వివరించారు. మనుషుల్లో అత్యాశ ఉండరాదని, అత్యాశ వున్నవారు ఎప్పుడు పైకి ఎదుగలేరన్నారు. శరణుల వచనాలు సమాజానికి అందించిన సందేశాలను వివరించిన స్వామీజీ. ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికతతో పాటు సామాజిక బాధ్యతను కూడా గుర్తించి నడుచుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం అన్నప్రసాద దాత రాజమోళి , ప్రకాష్ లకు అయన శాలువా, పూల దండలతో సత్కరించారు. కార్యక్రమానికి వీరశైవ లింగాయత్ సమాజ్ అధ్యక్షులు రాజశేఖర్ షెట్కార్, కార్యదర్శి రేకుల్గి సుభాష్ సమాజ పెద్దలు మడపతి బస్వరాజ్, సంగప్ప, బెండి శేఖర్, బండప్పమజ్జిగ కిరణ్ కుమార్, ఉల్లిగడ్డ శేఖర్, మాణిక్ ప్రభు రాజు భక్తులు, మహిళా భక్తులు, శరణులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామీజీ ప్రవచనాలను ఆలకించారు.

# గద్వాల కోట నిర్మాత, విద్యాదాత ఆదిలక్ష్మి దేవమ్మ వర్ధంతి ఘనంగా



**జోగులాంబ గద్వాల, ప్రతినిధి, ఆగస్టు 18 (జనంసాక్షి):** గద్వాల ప్రాంతానికి వెన్నెముకగా నిలిచిన మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ వర్ధంతిని గద్వాల ఎంఏఎల్‌డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య షేక్ కలందర్ బాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆదిలక్ష్మి దేవమ్మ చిత్రపటానికి అధ్యాపకులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ... గద్వాల కోట నిర్మాణం, జోగుళాంబ ఆలయ అభివృద్ధి, గద్వాల చేనేత చీరలకు ప్రపంచ గుర్తింపు తీసుకురావడంలో ఆదిలక్ష్మి దేవమ్మ కుటుంబం పోషించిన పాత్ర అమోఘమని తెలిపారు.గద్వాలలో ఉన్నత విద్యను ప్రజలకు అందుబాటులోకి తేవడానికి ఆమె చేసిన కృషి ఫలితంగానే నేడు ఎం ఏ ఎల్ డి కళాశాల వేలాది విద్యార్థులకు చదువు చెబుతోందని గుర్తుచేశారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని గద్వాల అభివృద్ధికి ఆమె చేసిన సేవలను స్మరించుకున్నారు.

# పాదయాత్రకు సంఘీభావం తెలిపిన కొండపాక మండల బిఆర్‌ఎస్ నాయకులు



**కొండపాక, ఆగస్టు 18 (జనంసాక్షి):** కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో కెసిఆర్ మళ్లీ ఈ తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితేనే ప్రజల బతుకులు బాగు పడతాయని తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ శ్రీరామరక్ష అని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం నుండి కెసిఆర్ గారు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని జాడే తిరుపతి, దుర్గం శంకర్ పాదయాత్ర చేస్తు సందర్భంలోదుద్దెడ గ్రామానికి చేరుకున్న సందర్భంగా కొండపాక మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్వాగతం పలికి శాలువాలతో సన్మానించి సంఘీభావం తెలపడం జరిగిందని జాడే తిరుపతి దుర్గం శంకర్ మాట్లాడుతూ అన్నారు.

ఈ కార్యక్రమంలో కొండపాక మండల బిఆర్ఎస్ నాయకులు పల్లె బాబు, నలమాసు వెంకటేశం, ఆత్కూరి సుధాకర్, దూదాటి శ్రీనివాస్, రేకులపల్లి సాగర్ రెడ్డి, చిక్కుడు యాదగిరి తోపాటు తదితరులు పాల్గొన్నారు

# తమ భూమిని తమకు తెలియకుండానే రిజిస్ట్రేషన్ చేయడంతో ఆందోళన దిగిన యజమానులు



**తూప్రాన్, ఆగస్టు 18(జనంసాక్షి):** తమకు తెలియకుండానే భూమిని వేరొకరి పేరుపై రిజిస్ట్రేషన్ చేశారంటూ మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామానికి చెందిన రైతులు తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో ఒక రైతు పురుగుల మందు తాగేందుకు యత్నించిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

కాళ్లకల్ గ్రామంలోని 6.29 ఎకరాల భూమిని తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, వేరే వ్యక్తి పేరిట రిజిస్ట్రేషన్ చేశారని బాధితులు ఆరోపించారు. మా భూమిని మాకు తెలియకుండా ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారు అని ప్రశ్నిస్తూ రైతులు, వారి కుటుంబ సభ్యులు మనోహరబాద్ లోని తహశీల్దార్ ఆఫీస్ వద్ద ధర్నాకు దిగారు.వర్గంటి మల్లారెడ్డి అనే రైతు తన వెంట తెచ్చుకున్న పురుగుల మందు డబ్బాను తీసి తాగేందుకు ప్రయత్నించాడు. వెంటనే గమనించిన పోలీసులు అప్రమత్తమై అతని చేతిలో ఉన్న డబ్బాను స్వాధీనం చేసుకున్నారు. అయితే, తీవ్ర మనస్తాపానికి గురైన మల్లారెడ్డి అక్కడికక్కడే స్పృహ కోల్పోవడంతో, వెంటనే కుటుంబ సభ్యులు ఆయనను కారులో సమీప ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్ వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడి పరిస్థితిని సర్దుబాటు చేసేందుకు ప్రయత్నించారు. రైతులకు తెలియకుండా రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందనే అంశంపై పోలీసు అధికారులు, తహసీల్దార్ మధ్య చర్చలు కొనసాగుతున్నాయి.

ఈ అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో బాధ్యులైన వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై తహసిల్దార్ వివరంగా చట్ట ప్రకారంగానే రిజిస్ట్రేషన్ చేశామని చెప్పారు.

# కాట్రియాలలో అండర్ డ్రైనేజీ పనులకు శ్రీకారం

- మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
- పారిశుధ్యానికి పెద్దపీట వేస్తాం : సర్పంచ్ కొత్త స్రవంతి
- అభివృద్ధి పనులకు నిధుల సద్వినియోగం









**రామాయంపేట,ఆగస్టు18 (జనంసాక్షి):** రామాయంపేట మండలంలోని కాట్రియాల గ్రామంలో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా అండర్ డ్రైనేజీ పనులకు శ్రీకారం చుట్టారు. సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ గుప్తా ఆధ్వర్యంలో పనులను ప్రారంభించారు. గ్రామపంచాయతీ నుంచి రూ.5 లక్షలు, VBGRAM పథకం ద్వారా రూ.10 లక్షలు కలిపి మొత్తం రూ.15 లక్షలతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో మురుగునీరు నిలిచిపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ పనులకు ప్రాధాన్యం ఇచ్చినట్లు పేర్కొన్నారు.

అండర్ డ్రైనేజీ నిర్మాణంతో మురుగునీరు సక్రమంగా వెళ్లడంతో పాటు పారిశుధ్య సమస్యలు తగ్గుతాయని తెలిపారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు.గ్రామ అభివృద్ధికి అందుబాటులో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని సర్పంచ్ తెలిపారు. డ్రైనేజీ పనులు పూర్తయితే వర్షాకాలంలో నీటి నిల్వలు, దోమల బెడద తగ్గి గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సభావత్ బాబు, కార్యదర్శి ధనలక్ష్మి,వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన ఏఎంసి చైర్మన్



**మునిపల్లి, ఆగస్టు 18 (జనంసాక్షి):** టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను రాయికోడు మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువతో సన్మానించారు.

## ఫోరమ్ అధ్యక్షుడిగా బాలరాజ్



**పాపన్నపేట,ఆగస్టు 18 (జనంసాక్షి):** ఉప సర్పంచుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తానని మండల ఉప సర్పంచుల ఫోరమ్ నూతన అధ్యక్షుడు నామపూర్ రోడ్డ బాలరాజ్ అన్నారు. మంగళవారం పాపన్నపేటలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఫోరమ్ ఎంపికను చేపట్టారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్ గౌడ్,జిల్లా అధ్యక్షుడు వెల్మకన్నె పేరూర్ అనిల్ కుమార్ సమక్షంలో ఈ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా రేష్మ సలీం,పత్రి సాయిలు,అనిత కృష్ణ లను ఎన్నుకున్నారు. ఉప సర్పంచులు సద్దాం హుస్సేన్,వాంకిడి రాము తదితరులు ఉన్నారు.

## బాల్య వివాహాల రహిత జిల్లాగా మార్చేందుకు అందరు కృషి చేయాలి

- **జిల్లా కలెక్టర్ హైమావతి**





**సిద్దిపేట బ్యూరో(జనంసాక్షి):** సిద్దిపేట జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి పిలుపునిచ్చారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లోని సమావేశ మందిరంలో బాల్య వివాహాల నిరోధక చట్టం-2006 అమలుపై సంబంధిత శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన జిల్లా స్థాయి కన్వర్జెన్సీ సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. **ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..** జిల్లాలో ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు సమాచారం అందిన వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా సర్పంచులు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఫంక్షన్ హాళ్లు, దేవాలయాల్లో వివాహాల నిర్వహణ సందర్భంగా వధూవరుల వయస్సుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను పరిశీలించేలా చర్యలు చేపట్టాలని డీపీఓను ఆదేశించారు. గ్రామ స్థాయిలో బాల్య వివాహాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. తహసీల్దార్లు, పోలీస్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీపీలు, సర్పంచులు సమన్వయంతో పనిచేస్తూ బాల్య వివాహ నిరోధానికి నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కాకపోతే, వారు ఎందుకు పాఠశాలకు రావడం లేదనే విషయాన్ని పాఠశాల ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని డిఈఓకు సూచించారు. బాల్య వివాహాలకు ఆర్థిక సమస్యలు కూడా ఒక కారణంగా ఉన్నందున, కుటుంబాలకు ఉపాధి, ఆర్థిక ప్రయోజనాలు కల్పించే దిశగా సంబంధిత శాఖలు చర్యలు చేపట్టాలని సూచించారు.బాల్య వివాహాలపై సత్వర చర్యలు చేపట్టేందుకు గ్రామ స్థాయిలో కమిటీల సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా పనిచేసి బాల్య వివాహాలను అడ్డుకున్నప్పుడే చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయగలమని కలెక్టర్ అన్నారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయి కన్వర్జెన్సీ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. మంగళ, గురువారాల్లో నిర్వహించే శానిటేషన్ డ్రైవ్‌ల సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో బాల్య వివాహ నిరోధక చట్టం-2006తో పాటు పిల్లలకు కల్పించిన హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ అందె వెంకటేశ్వర్లు బాల్య వివాహాల నిరోధక చట్టం-2006పై అధికారులకు సవివరంగా అవగాహన కల్పించారు.
కార్యక్రమంలో చివరగా జిల్లా కలెక్టర్ బాల్య వివాహాల నిర్మూలనపై రూపొందించిన వాయిస్ ఓవర్, వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. బాల్య వివాహాల నిర్మూలనపై అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రమేష్, డీఆర్వో నాగరాజమ్మ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ధనరాజ్, జిల్లా సంక్షేమ అధికారి శారద, డీపీఓ రవీందర్, రిసోర్స్ పర్సన్ అందె వెంకటేశ్వర్లు, సంబంధిత శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మెదక్ యువతకు ఉద్యోగాలు ఎక్కడ ?

- **ఎంఎస్ఎంఈ క్లస్టర్లు ఏర్పాటు చేయాలి: టీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బట్టి అజయ్**



**మెదక్ టౌన్, ఆగస్టు 18(జనంసాక్షి):** మెదక్ ప్రాంత యువత ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా, ఉద్యోగాలే మెదక్‌కు వచ్చేలా స్థానిక పారిశ్రామిక వ్యవస్థను అభివృద్ధి చేయాలని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బట్టి అజయ్ అన్నారు. జిల్లా యువతకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తీసుకొచ్చిన (యం ఎస్ ఎం ఈ) మెదక్ ఎంప్లాయిమెంట్ స్కిల్స్ & ఇండస్ట్రీ కనెక్ట్ కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. **ఈ సందర్భంగా బట్టి అజయ్ మాట్లాడుతూ..** యువత విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా పరిశ్రమల్లోని ఉద్యోగ అవకాశాలను అనుసంధానం చేయాలనే (యం ఎస్ ఎం ఈ ) ఆలోచన అభినందనీయమన్నారు. అయితే ఉద్యోగాలతో అనుసంధానం చేయడంతో పాటు, ఆ ఉద్యోగాలు మెదక్ నియోజకవర్గంలోనే లభించేలా స్థానిక పరిశ్రమలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మెదక్ నియోజకవర్గంలోని యువత ఉద్యోగాల కోసం నర్సాపూర్, సంగారెడ్డి, పటాన్‌చెరు, మేడ్చల్, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని పేర్కొన్నారు. ప్రతి మండలంలోని స్థానిక వనరులు, నైపుణ్యాలు, వ్యవసాయ ఆధారిత అవకాశాలు, సేవారంగ అవసరాలను గుర్తించి (యం ఎస్ ఎం ఈ) క్లస్టర్లు ఏర్పాటు చేసేలా ప్రత్యేక పారిశ్రామిక అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని కోరారు. (యం ఎస్ ఎం ఈ) క్లస్టర్ల ఏర్పాటుతో యువతకు ఉద్యోగాలు లభించడంతో పాటు చిన్న పరిశ్రమలు, వ్యాపారాలు, స్వయం ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అన్నారు. స్థానిక వనరులకు అనుగుణంగా పరిశ్రమలను ఏర్పాటు చేస్తే మెదక్ ఆర్థికాభివృద్ధికి కొత్త ఊతం లభిస్తుందని తెలిపారు.
అదేవిధంగా మెదక్ ప్రాంతంలోని రహదారి, రైల్వే, భౌగోళిక అనుసంధానాలను సమగ్రంగా అధ్యయనం చేసి డ్రై పోర్ట్ లేదా లాజిస్టిక్స్ హబ్ ఏర్పాటుకు ఉన్న అవకాశాలను ప్రభుత్వం పరిశీలించాలని బట్టి అజయ్ కోరారు. పారిశ్రామిక అభివృద్ధికి మెరుగైన రహదారి, హైవే కనెక్టివిటీ అత్యవసరమని, భవిష్యత్‌లో మెదక్‌ను పారిశ్రామిక, లాజిస్టిక్స్ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో సాంకేతిక అధ్యయనం చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు, పరిశ్రమల ప్రతినిధులు, యువత సమష్టిగా పనిచేస్తే మెదక్‌ను బలమైన ఉపాధి కేంద్రంగా అభివృద్ధి చేయడం సాధ్యమవుతుందని బట్టి అజయ్ అభిప్రాయం.

## కొల్చారంలో మహిళలకు కుట్టు శిక్షణ శిబిరం



**కొల్చారం, ఆగస్టు 18 (జనంసాక్షి):** మహిళలు స్వయం శక్తితో ఎదిగి, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు కుట్టు శిక్షణ ఎంతో దోహదపడుతుందని మెదక్ మిల్లీ అసోసియేషన్ ప్రతినిధులు అన్నారు. మంగళవారం కొల్చారం మండల కేంద్రంలో మెదక్ మిల్లీ అసోసియేషన్ సౌజన్యంతో కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ శిబిరాన్ని మెదక్ మిల్లీ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఉమర్ ఖాన్, జాయింట్ సెక్రటరీ మహమ్మద్ రియాజోద్దీన్, సుప్రీం బాడీ మెంబర్ మీర్ జాఫరుల్లా తహెర్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.
**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...** మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేందుకు కుట్టు శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు శిక్షణ కొనసాగుతుందని, మూడు నెలల నిర్ణీత వ్యవధిలో శిక్షణ పూర్తవుతుందని చెప్పారు. కులమతాలకు అతీతంగా ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ శిక్షణ కోసం తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. శిక్షణ పూర్తయిన అనంతరం అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేస్తామని పేర్కొన్నారు.
కార్యక్రమంలో జెలే నజీమా, ఇన్‌చార్జి సానియా సమీరా, శిక్షకురాలు హైమాది బేగం, స్థానికులు అరిఫోద్దీన్, ఖదీర్, హైమద్, సమీర్, ఆర్షద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొత్తకోట దయాకర్ రెడ్డి జయంతి వేడుకలు

- **సతీమణి సీతా దయాకర్ రెడ్డి పూజలు**



**ఆత్మకూర్, ఆగస్టు 18 (జనంసాక్షి):** కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి జయంతి వేడుకలు మంగళవారం ఆత్మకూరులో ఘనంగా నిర్వహించారు. స్థానిక సాయిబాబా ఆలయంలో కొత్తకోట దయాకర్ రెడ్డి సతీమణి, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సమితి చైర్ పర్సన్ సీతా దయాకర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. సాయిబాబాకు పూలమాలలు వేసి కొత్తకోట దయాకర్ రెడ్డి సేవలను స్మరించుకున్నారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తకోట దయాకర్ రెడ్డి పేదల పట్ల చూపిన ప్రేమ, ప్రజాసేవ ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు సేవ చేస్తామని పేర్కొన్నారు.
అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గాలి పంప్ శీను, నాగేశ్వర్, దీన్నె శ్రీనివాసు, రామలక్ష్మారెడ్డి, కొత్తపల్లి మాసన్న, నర్వ జగన్మోహన్ రెడ్డి, అత్తయ్య గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ రహిత ఆత్మకూర్‌కు సహకరించండి... వ్యాపారులకు మున్సిపల్ కమిషనర్ పిలుపు



**ఆత్మకూర్,ఆగస్టు 18 (జనంసాక్షి):** ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించి, పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఎ.నరేష్ కుమార్ పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం వర్తక సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్లాస్టిక్ నిషేధం అమలు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం నివారణ, ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగం, దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని అరికట్టడం తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో పరిశుభ్రతను మెరుగుపరచడంతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కలిగే పర్యావరణ నష్టాన్ని తగ్గించేందుకు వ్యాపారులు మున్సిపాలిటీకి సహకరించాలని కోరారు. నిషేధిత ప్లాస్టిక్ వినియోగం, విక్రయాలపై మున్సిపల్ సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తారని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ప్రజలకు కూడా అవగాహన కల్పిస్తూ ప్లాస్టిక్‌కు బదులుగా క్లాత్ బ్యాగులు, పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను వినియోగించేలా ప్రోత్సహించాలని సూచించారు.

# అఖిలపక్షం ఆధ్వర్యంలో వెల్దుర్తి బంద్ సంపూర్ణం

## ఆరవ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు




**వెల్దుర్తి, ఆగస్టు 18 (జనంసాక్షి):** తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను వెల్దుర్తి పట్టణంలోని ఏర్పాటు చేయాలని అఖిలపక్షం ఆధ్వర్యం లో నిర్వహించిన వెల్దుర్తి బంద్ సంపూర్ణంగా కొనసాగింది ఉదయం నుండే వ్యాపార వాణిజ్య సముదాయాలు స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నాయి. ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు బంధు నిర్వహించి భారీ ర్యాలీగా పురవీధుల గుండా తిరుగుతూ తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను వెల్దుర్తి లోను ఏర్పాటు చేయాలని నినాదాలు చేస్తూ అంబేద్కర్ చౌరస్తా వద్ద మానవహారం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వెల్దుర్తి పట్టణంలోని స్కూలు ఏర్పాటు చేసినట్లయితే చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు సౌకర్యంగా ఉంటుంది అని మారుమూల గ్రామాలలో ఆ స్కూలును ఏర్పాటు చేసినట్లయితే రవాణా సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడతారని ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను వెల్దుర్తిలోని ఏర్పాటు చేయాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ కోదండశేఖర్ గౌడ్ చందు కుమ్మరి పవన్ గణేష్ గ్రామ సర్పంచ్ దండెం ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు

# బోరు మోటర్ల కేబుల్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్ల చోరీ కేసులో నిందితుల అరెస్ట్



**కొల్చారం, ఆగస్టు 18 (జనంసాక్షి):** కొల్చారం మండల పరిధిలో గత నెల రోజులుగా బోరు మోటర్ల కేబుల్ వైర్లు, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను చోరీచేస్తున్న నిందితులను కొల్చారం పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా, తాము చేసిన చోరీలను అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల విచారణలో కొల్చారం మండలంతో పాటు పాపన్నపేట, కౌడిపల్లి మండలాల్లోనూ బోరు మోటర్ల కేబుల్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లను చోరీచేసినట్లు నిందితులు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. వివిధ ప్రాంతాల్లో వరుసగా జరుగుతున్న చోరీలపై దృష్టి సారించిన కొల్చారం పోలీసులు ప్రత్యేకంగా దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నిందితులను రిమాండ్ నిమిత్తం మెదక్ కోర్టు మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు.

# ఎండు గంజాయి పట్టివేత



**చిన్నశంకరంపేట, ఆగస్టు 18(జనంసాక్షి):** చిన్నశంకరంపేట గ్రామ శివారులో సోమేశ్వర ఆలయం కామారం రోడ్డు లో బీహార్ రాష్ట్రానికి చెందిన అర్జున్ సాహూ అనే వ్యక్తి నుండి 310 గ్రాములు పట్టుకున్నట్లు రామాయంపేట ఎక్సైజ్ సీఐ నరేందర్ తెలిపారు. దీని విలువ రూ.60వేలు ఉంటుందని తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు అర్జున్ సాహూ అనే వ్యక్తి వద్ద తనిఖీలు చేయగా గంజాయి దొరికిందని అరెస్టు చేసినట్లు తెలిపారు

# వరల్డ్ గిన్నిస్ రికార్డు కైవసం చేసుకున్న సిద్దిపేట కరాటే క్రీడాకారులు

- గంటలో 6 వేల పంచులు కొట్టిన క్రీడాకారుడు
- అభినందించిన చేర్యాల ప్రజలు



**చేర్యాల, ఆగస్టు 18(జనంసాక్షి):** వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం చెన్నైలోని సెంట్ థామస్ డిగ్రీ కళాశాల ఇండోర్ స్టేడియంలో వరల్డ్ గిన్నిస్ రికార్డు పోటీలు నిర్వహించారు. సంస్థ ఫౌండర్ బాలు మురుగన్ నేతృత్వంలో జరిగిన ఈ పోటీలకు భారతదేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి, 8 దేశాల నుంచి దాదాపు 1100 మంది కరాటే క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభ చాటారు. ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం, సిద్దిపేట జిల్లాకు చెందిన క్రీడాకారులు సత్తా చాటారు. సిద్దిపేట జిల్లాకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, కరాటే రాష్ట్ర చీఫ్ కోచ్ డాక్టర్ మొహమ్మద్ సాజిద్ పాషా (బ్లాక్ బెల్ట్ ఆరో డాన్) సీనియర్స్ విభాగంలో ఆస్మా తరానుం అరిబా హునేన్ జూనియర్ గర్ల్స్ విభాగంలో మిర్జా అబ్దుల్ ఆహాద్ కిడ్స్ విభాగంలో వరల్డ్ గిన్నిస్ రికార్డు సాధించారు. గంట వ్యవధిలో 6 వేల వివిధ రకాల పంచులు కొట్టి వీరు ఈ రికార్డును కైవసం చేసుకున్నారు. వీరి ఘనతను సిద్దిపేట జిల్లాకు చెందిన పలువురు విద్యావేత్తలు, రాజకీయ నాయకులు,ఉపాధ్యాయులు అభినందించారు.

# వీరెడ్డి వెంకట్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**ఉర్కొండ, ఆగస్టు 11, (జనంసాక్షి):** ఉర్కొండ మండలంలోని నర్సంపల్లి గ్రామానికి చెందిన వీరెడ్డి వెంకట్ రెడ్డి మాతృమూర్తి వీరెడ్డి ప్రమిళమ్మ ఇటీవలే మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి గ్రామానికి చేరుకొని మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో మాదారం మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు రమేష్ నాయక్ , స్థానిక సర్పంచ్ శైలజ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పరామర్శ - మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**వనపర్తి బ్యూరో, ఆగస్టు18 (జనంసాక్షి):** పెద్దమందడి మండలంలోని దొడగుంటపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కేశపాక ప్రవీణ్ కుమార్ సోదరి హార్ట్ స్ట్రోక్‌కు గురై వనపర్తి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ విషయం గ్రామ నాయకులు పానుగంటి సురేష్ కుమార్, కొను శ్రీనివాస్ రెడ్డి ద్వారా తెలుసుకున్న మాజీ మంత్రి శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెంటనే ఆసుపత్రికి చేరుకుని మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అంత్యక్రియల నిర్వహణకు తక్షణ సాయంగా రూ.5,000 ఆర్థిక సహాయాన్ని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గ్రామ నాయకుల ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొను శ్రీనివాస్ రెడ్డి, పానుగంటి సురేష్ కుమార్, జానకి రాములు, గజ్జ రాములు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనీ చేయాలి

- గ్రామాల్లో ఉండే సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలి
- మండల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**మిడ్జిల్. ఆగస్టు 18 (జనంసాక్షి):** అధికారులు ప్రజాప్రతినిధులు కలిసిమెలిసి సమన్వయంతో పని చేయాలని గ్రామాల లో ఉన్న సమస్యలను ప్రజా ప్రతినిధులు. అధికారుల. దృష్టికి తీసుకువస్తే సానుకూలంగా స్పందిస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు సమస్యల పరిష్కారానికై మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సమీక్ష సమావేశానికి మంగళవారం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి. ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.

గత ప్రభుత్వంలో సర్వసభ్య సమావేశంలో సభ్యులను మాట్లాడినీయకుండా మైకులను లాక్కునే వారని అన్నారు. కానీ ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి మాట్లాడేకి కల్పిస్తూ ప్రతిపక్షంలో ఉన్న సర్పంచులు పాలత్పక్షంలో ఉన్న సర్పంచులు మాట్లాడినప్పుడే గ్రామాలలో ఉండే సమస్యలు తెలుస్తాయని ప్రతి ఒక్కరికి సమస్యలపై మాట్లాడే కల్పిస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలోని రోడ్లు అసంపూర్తిగా ఉన్నాయని సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ రోడ్లు వేసిన కాంట్రాక్టర్ల బిల్లులు అందకపోవడంతో పనుల్లో జాప్యం జరుగుతున్నాయని కాంట్రాక్టర్లకు వెంటనే బిల్లులకు సంబంధించిన నిధులను విడుదల చేయకపోతే పదివేల మందితో దీక్ష చేసేందుకు వెనుకాడ బోనని ఇదివరకే చెప్పానని మళ్లీ ఇప్పుడు చెబుతున్నానని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి. అన్నారు గ్రామాలలో ఉండే విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం వెంటనే సమస్యల పరిష్కారానికి సంబంధించిన నిధుల ప్రపోజల్ ని తయారుచేసి అందజేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు మండలంలో విద్యుత్ సబ్ స్టేషన్ ల నిర్మానాల కోసం పెండింగ్లో ఉన్న రాణి పేట. సింగం దొడ్డి. సబ్ స్టేషన్ మంజూరైన వాటికి వెంటనే టెండర్ కాల్ ఫర్ చేయాలని మసిగుండ్లపల్లి గ్రామంలో విద్యుత్ సమస్య. ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి మీ గ్రామం తోపాటు చుట్టుపక్కల ఆరు గ్రామపంచాయతీలకు గాను విద్యుత్ సమస్య పరిష్కారం కోసం సబ్ స్టేషన్ మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మిడ్జిల్. చిల్వేర్. గ్రామాలలో మంజూరైన అంగన్వాడి బిల్డింగులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ పనులకు ఇసుక సమస్య ఉందని ఎమ్మెల్యే తీసుకురాగా ఇట్టి విషయం పై కలెక్టర్ తో చర్చించి ట్రాక్టర్ల ద్వారా తరలించేందుకు కలెక్టర్ తో మాట్లాడతారని సర్పంచ్ లకు సూచించారు. మండలంలోని గ్రామాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి అధికారులు వెంటనే చొరవ చూపి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

వివిధ గ్రామాలలో మిషన్ భగీరథ పైపు లీకేజీలను సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో సర్పంచ్‌లపై భారం పడి ప్రజలకు సమాధానం చెప్పలేక మరమ్మతులు చేపిం చేందుకు సర్పంచ్ లు అప్పుల ఫాలు అవుతున్నారని మిషన్ భగీరథ నిధులు పుష్కలంగా ఉన్నాయని సంబంధిత కాంట్రాక్టర్ల ద్వారా గ్రామాలలో లీకేజీ పనులను చేయించాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాల్లో ఉండే సమస్యలు అధికారుల నుంచి కాని పరిస్థితిలో ఉంటే నా దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వంతో మాట్లాడి సంబంధిత మంత్రికి విన్నవించి సమస్య ష్కరించే విధంగా చర్యలు చేపడతారని అన్నారు.

ఈసమావేశంలో బాదేపల్లి మార్కెట్ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి. ప్రత్యేక అధికారి విష్ణు నందన్. తాసిల్దార్ రాఘవేందర్ రెడ్డి ఎంపీడీవో లక్ష్మణ్ రాథోడ్. ఎంపీ ఓ రాఘవేందర్ రెడ్డి. అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

- వృద్ధులకు పండ్ల పంపిణీ..



**గండీడ్,ఆగస్టు18 (జనంసాక్షి):** వృద్ధుల ఆరోగ్య సంరక్షణకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని బీజేపీ గండీడ్ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. తన జన్మదిన వేడుకలను పురస్కరించుకుని,మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించిన ఆయన..అక్కడ చికిత్సపొందుతున్న వృద్ధులను పరామర్శించి.పండ్లు పంపిణీ చేశారు.

ఈసందర్భంగా పీహెచ్‌సీని పరిశీలించిన విజయ్‌కుమార్‌రెడ్డి,వృద్ధుల ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారికి ఎదురవుతున్న ఇబ్బందులు, వైద్య సేవలపై వివరాలు తెలుసుకుని,సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడారు. వృద్ధుల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. అనంతరం బీజేపీ నాయకులు,కార్యకర్తల సమక్షంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు చిట్యాల యాదగిరి,జనరల్ సెక్రటరీ కుడుముల రాజు,వెంకటయ్యతో పాటు బీజేపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన

**నర్సాపూర్, ఆగస్టు 18 (జనంసాక్షి):** ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు వాతావరణ మార్పులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. నర్సాపూర్ మండల కాగజ్ మద్దూర్ గ్రామంలో మంగళవారం రైతులకు ఎల్‌నినో పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్, శాస్త్రవేత్త మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గడం, ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవడం, పంటల పెరుగుదలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. రైతులు వాతావరణ సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. తక్కువ నీటితో సాగు చేయగల రాగి, జొన్న, మినుము వంటి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని, మొత్తం విస్తీర్ణంలో ఒకేసారి విత్తకుండా దశలవారీగా విత్తుకోవాలని సూచించారు. నీటిని పొదుపుగా వినియోగించడంతో పాటు నేలలో తేమను కాపాడే చర్యలు చేపట్టాలని, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ శాఖ



సూచించే యాజమాన్య పద్ధతులను పాటించాలని కోరారు. రైతులు తమ గ్రామ వ్యవసాయ విస్తరణాధికారులు, వ్యవసాయ అధికారులను సంప్రదించి మండలానికి అనుగుణమైన ప్రత్యామ్నాయ పంటల వివరాలు తెలుసుకుని సాగు చేయాలని సూచించారు. తాజా సాంకేతిక సలహాలు, వాతావరణ ఆధారిత వ్యవసాయ సూచనలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవీ పీడీ శ్రీనివాస్, టీఆర్‌వీకే హెడ్ డా. సతీష్, సహాయ వ్యవసాయ సంచాలకులు సంధ్యారాణి, వ్యవసాయ అధికారి దీపిక, వ్యవసాయ విస్తరణాధికారులు, హార్టికల్చర్ అధికారి మహేశ్వరి, రైతులు పాల్గొన్నారు.

# ఆగస్టు 23న చలో హైదరాబాద్‌కు ఉద్యోగుల పిలుపు

- ఉద్యోగుల హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలి

**తెలకపల్లి, ఆగస్టు 18, (జనంసాక్షి):** నూతన పెన్షన్ విధానం (సి.పి.ఎస్)ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానం (ఓ.పి.ఎస్)ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న హైదరాబాద్‌లో నిర్వహించే బహిరంగ సభకు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని మండల సిపిఎస్ ఉద్యోగుల కమిటీ పిలుపునిచ్చింది. మంగళ వారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సిపిఎస్ ఉద్యోగుల కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. 2004 తర్వాత నియామకమైన ఉద్యోగులందరికీ ఓ.పి.ఎస్ ను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 23న ఆదివారం హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించే బహిరంగ సభకు మండలంలోని ప్రతి ఉద్యోగి తమ కుటుంబ సభ్యులతో కలిసి హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఉద్యోగుల హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపు





నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బి. జైపాల్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, కోశాధికారి రవి, ఉపాధ్యక్షులు రమేష్, కళ్యాణ్‌తో పాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

# నేడు బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అధ్యక్షతన సమావేశం
- కొల్చారం బాబా గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహణ

**కొల్చారం, ఆగస్టు 18 (జనంసాక్షి):** కొల్చారం మండల కేంద్రంలోని బాబా గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా తెలిపారు. నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరగనుందని పేర్కొన్నారు. పార్టీని మండలంలో మరింత బలోపేతం చేయడం, నాయకులు-కార్యకర్తల మధ్య సమన్వయం, రానున్న పార్టీ కార్యక్రమాలపై సమావేశం లో చర్చించే అవకాశం ఉందన్నారు. మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, సింగిల్ విండో చైర్మన్లు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా కోరారు.



# శభాష్ గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఎన్నిక

**చేర్యాల, ఆగస్టు 18 (జనంసాక్షి):** జనగామ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం, సిద్దిపేట జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి సూచన మేరకు, చేర్యాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంజ మల్లేశం ఆధ్వర్యంలో శభాష్ గూడెం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శభాష్ గూడెం గ్రామ శాఖ అధ్యక్షులుగా యామ సిద్దులు, గౌరవ అధ్యక్షునిగా శ్రీరాముల ఉప్పలయ్య, ఉపాధ్యక్షులుగా గంగి బాబు, ప్రధాన కార్యదర్శిగా సుంకోజు నరసింహ చారి, కోశాధికారి మేకల రాజు, కార్యదర్శిగా కుమ్మరి తిరుపతి, గాడి పల్లి నరసింహులు, ఏదుల సత్తయ్య, జనరల్ సెక్రెటరీ ఆకుల ఎల్లం, ముఖ్య సలహాదారుడు రాజపేట జాన్, కమిటీ సభ్యులుగా బోదాసు ఆంజనేయులు, ఏదుల చిన్న కనకయ్య, దాసరి శ్రీశైలం, చీకోటి నరసింహులు, గజ్జి ఆంజనేయులు, గంగి నాగరాజు రాజపేట రాజు, కుమ్మరి ఎల్లేష్ పుల్లంపల్లి నవీన్, కుమ్మరి వెంకటేష్, బోదాసు బిక్షపతి గాంధాల నరేందర్, ఏదుల శ్రీకాంత్, ఉల్లంపల్లి నరేష్ బోదాసు మమత, ఆకుల సుగుణ, రాజపేట జయ, బోధసు ఆంజనేయులు, శ్రీరాముల యాదగిరి, కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చేర్యాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంజ మల్లేశం మాట్లాడుతూ.. గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, పార్టీ సిద్ధాంతాలను



ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ సభ్యులు సమిష్టిగా కృషిచేయాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పుర్మ ఆగంరెడ్డి, కొమురవెల్లి మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య, కొండపోచమ్మ చైర్మన్ గూడెపు మహేష్, జనగామ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి అందే నాని బాబు, జనగామ జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ తాటికొండ సదానందం, చింతల మల్లేశం, మంతపురి భూమయ్య, చీకోటి నరసింహులు, నాగపురి గ్రామ శాఖ అధ్యక్షుడు చెన్నమల బాబు, తాళ్లపల్లి నరసయ్య, బైతి శ్రీశైలం, లింగంపల్లి బాబు, చిన్నమల్ల ఎల్లం, తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాలలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు


**చేర్యాల, ఆగస్టు 18(జనంసాక్షి):** చేర్యాల పట్టణ కేంద్రంతో పాటు పలు గ్రామాలలో సర్దార్ సర్వాయి పాపన్న 376 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అణగారిన వర్గం నుండి ఎదిగి, తోటివారిని పోరాట శక్తిగా మలిచి



సామాజిక అసమానతలు, దోపిడీ, ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధుడు పాపన్న అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రకృతి ఒడిలో పరమశివుడు

**ధరూర్, ఆగస్టు 18 (జనంసాక్షి):** నేడు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నెట్టెంపాడు గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ గోవింద్ సంగాల పార్క్ వద్ద ప్రకృతి అందాల మధ్య కొలువైన పరమశివుని విగ్రహాన్ని అద్భుతంగా కెమెరాలో బంధించారు. పచ్చని చెట్లు, రంగు రంగుల పూలు, జూరాల ప్రాజెక్టు పరిసరాల పచ్చదనంతో ఈ ఛాయాచిత్రం చూపరులను ఆకట్టు



కుంటోంది. ప్రకృతి, ఆధ్యాత్మికతను ఒకే ఫ్రేమ్‌లో అందంగా మేళవించిన ఈ చిత్రం ఫోటోగ్రాఫర్ ప్రతిభకు నిదర్శనంగా నిలిచింది.

# చేర్యాల మున్సిపాలిటీలో విద్యుత్ అవసరాలను తీర్చండి

**చేర్యాల, ఆగస్టు 18(జనంసాక్షి):** భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి చొరవతో సిద్దిపేట జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ ని చేర్యాల మాజీ జెడ్పీటిసి కొమ్ము నర్సింగరావు చేర్యాల మాజీ కో ఆప్షన్ సభ్యు లు ఎండి ఖాజా మంగళవారం కలిసి చేర్యాల మున్సిపల్ పట్టణ పరిధిలోని 3,5,7,12 వార్డు లతోపాటు శివారు కాలనీలలో



విద్యుత్తు అవసరాల దృశ్య, రోడ్డు మధ్యలో ఉన్న అటువంటి విద్యుత్ స్తంభాలను తొలగించడంతోపాటు ఇండ్లకు కరెంట్ పోల్స్ దూరం ఉండడంతో కరెంటు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

వార్డులలో విద్యుత్ స్తంభాలు అవసరం ఉన్నచోట కొత్తవాటిని మంజూరు చేయాలని తెలపడంతో మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొమ్ము రాజేశ్వరి, వెలుగల దుర్గయ్య, పొతు గంటి ప్రసాద్, మహమ్మద్ షరీఫాబేగం తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ డిఈగా రాజు నాయక్ అదనపు బాధ్యతలు



**నారాయణపేట ఆగస్టు 18 (జనంసాక్షి):** నారాయణపేట డిఈగా రాజు నాయక్ డిఈటి మంగళవారం అదనపు బాధ్యతలు చేపట్టారు. డిఈ మాట్లాడుతూ విద్యుత్ శాఖ సిబ్బంది క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో అధికారులకు సూచించారు. విద్యుత్ శాఖ లో ఉద్యోగం రావడం పూర్వజన్మ సుకృతం అన్నారు. ప్రకృతి లో సూర్యుడు మనకు పగలు వెలుతురు ను అందిస్తున్నాడు. రాత్రి సమయంలో అదేపనిగా మన విద్యుత్ ద్వారా ప్రజలకు నిర్విరామంగా అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించటంలో ఏఈలు, సిబ్బంది అందుబాటులో ఉండాలని కోరారు. అనంతరం ఈ సందర్భంగా 1104 యూనియన్ సర్కిల్ ప్రెసిడెంట్ పోలెమోని గోవింద్ రాజు, సర్కిల్ సెక్రటరీ మొగులప్ప శాలువా తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# గుండుమల్‌లో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

- మార్చి 2027 నాటికి ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం పూర్తి చేయాలి
- నిర్మాణ పనుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి

**గుండుమల్ ఆగస్ట్ 18(జనంసాక్షి):** గుండుమల్ మండలంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి, నిర్మాణ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక పరిశీలించారు. గుండుమల్‌లో రూ.5.50 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. మొదటి అంతస్తు స్లాబ్ పనులు పూర్తికాగా, రెండో అంతస్తు స్లాబ్ పనులు కొనసాగుతున్నట్లు అధికారులు వివరించారు. మార్చి 2027 నాటికి పనులు పూర్తి చేసి, వచ్చే విద్యా సంవత్సరం నుంచే జూనియర్ కళాశాలను నూతన భవనంలో నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

మండలంలో కొనసాగుతున్న ఇతర నిర్మాణ పనులపై కలెక్టర్ ఆరా తీశారు. హాస్టల్, జూనియర్ కళాశాల, మండల కార్యాలయాల సముదాయం తదితర నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు అధికారులు వివరించారు.

పాత ఎస్సీ బాలుర వసతి గృహం వెనుక రూ.1.40 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న నూతన ఎస్సీ వసతి గృహాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. మొదటి అంతస్తు స్లాబ్ పనులు పూర్తి కాగా, నిర్మాణ పనులను రెండు నెలల్లోగా పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మండల కార్యాలయాల సముదాయం, ఎస్సీ వసతి గృహం, ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణ ప్రదేశాల్లో పనులు జరుగుతున్న సమయంలో సిబ్బంది ఎవరూ ఉండటం లేదని తాను ఈ మార్గంలో వెళ్తున్న సమయంలో గమనించినట్లు కలెక్టర్ తెలిపారు. అవసరమైతే నిర్మాణ ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



అనంతరం గుండుమల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో రూ.8.80 కోట్లతో కొనసాగుతున్న మండల కార్యాలయాల సముదాయం నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటికే మంజూరైన నిధుల్లో రూ.8 కోట్లకు పైగా ఖర్చు కాగా, పనుల పూర్తికి అదనంగా మరో రూ.2 కోట్లు అవసరమని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అదనపు నిధులు మంజూరైతే ఎప్పటిలోగా పనులు పూర్తి చేస్తారో అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

**పంచాయతీరాజ్ రోడ్లపై ఆరా...**

కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని మద్దూరు, కొత్తపల్లి, గుండుమల్, కోస్గి మండలాల్లో పంచాయతీరాజ్ రోడ్ల గురించి జిల్లా కలెక్టర్ ఆరా తీయగా.. ఆయా నాలుగు మండలాల్లో పీ ఆర్ రోడ్ల నిర్మాణాలకు మొత్తం రూ.456 కోట్లు మంజూరైనట్లు పంచాయతీరాజ్ ఈఈ అశోక్ కుమార్ తెలిపారు. బ్రిడ్జిలు, కల్వర్టులతో కూడిన మల్టీ కనెక్టెడ్ రోడ్ల నిర్మాణానికి అదనంగా రూ.417 కోట్ల ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు.

మొత్తం 97 పనుల్లో 48 పనులకు అదనపు అనుమతుల కోసం ప్రతిపాదనలు పంపినట్లు ఈఈ కలెక్టర్‌కు తెలిపారు. రోడ్లు, భవనాలు, ఇతర అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## కరెంట్ షాక్‌తో రైతు మృతి



**మల్దకల్, ఆగస్టు 18 (జనంసాక్షి):** మండల కేంద్రానికి చెందిన కుమ్మరి తిమ్మప్ప (43) విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తిమ్మప్ప మంగళవారం పొలంలో ఉన్న విద్యుత్ మోటార్‌ను ఆన్ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురైన మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడికి భార్య,ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. తిమ్మప్ప మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించగాగ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

### పండుగ సాయన్న ఉత్సవాలపై

## జడ్చర్ల ముదిరాజ్ సంఘం హర్షం

**జడ్చర్ల, ఆగస్టు 18 (జనంసాక్షి):** పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి అక్టోబర్ 22, వర్ధంతి డిసెంబర్ 10 లను ప్రతి సంవత్సరం ప్రభుత్వ అధికారిక ఉత్సవాలుగా నిర్వహించాలని నిర్ణయించడంపై జడ్చర్ల మండల ముదిరాజ్ కులస్తులు, సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కృషి చేసిన మంత్రి వాకిటి శ్రీహరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయం ముదిరాజ్ సమాజ ఆత్మగౌరవానికి దక్కిన గుర్తింపు అని కొనియాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

### మాజీ ఎమ్మెల్యే దివంగత

## కొత్తకోట దయాకర్ రెడ్డి 73వ జయంతి వేడుకలు



**అమరచింత, ఆగస్టు 18(జనంసాక్షి):** మండల తెలుగుదేశంపార్టీఅధ్యక్షులు మోదీ మనోరాజు ఆధ్వర్యంలో ఘనంగా మంగళవారం పాత బస్టాండ్ నందు ఎన్టీఆర్ విగ్రహం దగ్గర నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సమితి చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, జగదబిరెడ్డి డీలర్ శాంతన్న పెద్ద బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి: ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి బ్యూరో, ఆగస్టు 18 (జనంసాక్షి):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా వనపర్తి నంది హిల్స్‌లోని తన నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన గొప్ప ప్రజా యోధుడని కొనియాడారు. సామాన్య కుటుంబం నుంచి ఎదిగిన పాపన్న గౌడ్ ఆనాటి అణచివేత, దోపిడీ, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడి ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. సామాన్య ప్రజలను ఏకం చేసి వారికి అండగా నిలిచిన పాపన్న గౌడ్ బలహీన వర్గాల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారని అన్నారు. ప్రజల హక్కులు, స్వేచ్ఛ, ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. తెలంగాణ గడ్డపై ప్రజల కోసం పోరాడిన వీరుల చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు, పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలను విషజ్వరాల నుంచి కాపాడాలి



**సంగారెడ్డి, ఆగస్టు 18(జనంసాక్షి):** అధిక వర్షాలతో పాటు దోమల బెడద పెరగడంతో ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నారని తెలంగాణ వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య లోపాలను వెంటనే తొలగించి దోమలు, ఈగల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో 24 గంటలు వైద్యులు, నర్సులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, రక్త పరీక్ష కేంద్రాలు, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. అవసరమైన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలను విషజ్వరాల నుంచి కాపాడాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని డి.కుమార్ హెచ్చరించారు.

## అక్రమ ఇసుక తరలించేందుకు ప్రయత్నించిన జెసిబి ట్రాక్టర్‌ను పట్టుకున్న ఆర్ఐ అంబిక

**మిడ్జిల్, ఆగస్టు 18 (జనంసాక్షి):** మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారులో దుందుభి వాగులో అక్రమంగా ఇసుక తరలించేందుకు ప్రయత్నించిన జెసిపి. ట్రాక్టర్ ను. ఆర్ ఐ అంబిక సమాచారంతో పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించారు. అక్రమ ఇసుక తరలిస్తున్నారని ఫోను ద్వారా సమాచారం తెలుసుకున్న ఆర్ఐ అంబిక సిబ్బందితో కలిసి దుందుభి పరివాహక ప్రాంత పరిసరాల్లో ఇసుక అక్రమ రవాణా చేసేందుకు సిద్ధంగా ఉన్న జెసిపిని ట్రాక్టర్ ను రెవెన్యూ సిబ్బంది సహాయంతో పోలీసు స్టేషన్కు తరలించి ఎస్సై శ్రీనివాస్ యాదవ్ కు అప్పగించారు

## బడుగు,బలహీన వర్గాల హక్కుల కోసం పాపన్న గౌడ్ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం

- ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 జయంతి వేడుకలు
- అడిషనల్ కలెక్టర్ పాండు, డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి

**సంగారెడ్డి, ఆగస్టు 18 (జనంసాక్షి):** సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదనపు కలెక్టర్ పాండు, డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వ అధికారికంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ పాండు , డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి గౌడ సంఘం నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన, బడుగు,బలహీన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం ధైర్యంగా పోరాడిన మహనీయుడని అన్నారు. అన్యాయం, దోపిడీ, అసమానతలకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.అణగారిన వర్గాలకు ఆత్మగౌరవం, సమాన హక్కులు, స్వేచ్ఛ లభించాలనే లక్ష్యంతో ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ప్రజల కోసం ధైర్యంగా నిలబడిన ఆయన స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

సమాజంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి జగదీష్, ఎక్సైజ్ శాఖ అధికారి, మున్సిపల్ చైర్ పర్సన్ వనిత సంతోష్ కుమార్, యువజన సంఘాల నాయకుడు కూన వేణుగోపాల్, గౌడ సంఘం నాయకులు ఆశన్న గౌడ్, రమేష్ గౌడ్, నక్క నాగరాజ్ గౌడ్, సురేందర్ గౌడ్, జంగయ్య గౌడ్, కిరణ్ గౌడ్, వెంకటేశ్వర్ గౌడ్, వార్డు కౌన్సిలర్ శైలేందర్ రెడ్డి, తోపాజి అనంత కిషన్, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు





## సెలూన్లకు ఉచిత విద్యుత్ పథకం పూర్తిస్థాయిలో అమలు చేయాలి: వెంకటేశ్వర్లు



**గద్వాల, ఆగస్టు 18 (జనంసాక్షి):** నాయి బ్రాహ్మణుల సెలూన్లకు ప్రభుత్వం ప్రకటించిన ఉచిత విద్యుత్ పథకాన్ని వెంటనే పూర్తిస్థాయిలో వర్తింప జేయాలని నాయి బ్రాహ్మణ సంఘం గద్వాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం సంఘం సభ్యులతో కలిసి ఆయన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. 2021 ఏప్రిల్ 1 నుంచి పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బకాయిలను పూర్తిగా మాఫీ చేయాలని, ఆ తేదీ తర్వాత కొత్తగా ప్రారంభించిన సెలూన్లకు కూడా ఉచిత విద్యుత్ మీటర్లు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా వృద్ధ నాయి బ్రాహ్మణులకు 2014లో హామీ ఇచ్చిన పెన్షన్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఉచిత విద్యుత్ అని ప్రకటించినా ఇప్పటివరకు చాలా మంది సెలూన్ యజమానులకు మీటర్లు మంజూరు కాలేదని, దీంతో భారీ విద్యుత్ బిల్లులు చెల్లించలేక ఇబ్బందులు పడు తున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాయి బ్రాహ్మణులు పేద కుటుంబాల నుంచి వచ్చి చిన్న సెలూన్లు నడిపి జీవనం సాగిస్తున్నారని, ఉచిత విద్యుత్ వర్తిస్తే వారికి కొంత ఉపశమనం కలుగుతుందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు, పట్టణ, మండలాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్



**కృష్ణ, ఆగస్టు 18 (జనంసాక్షి):** కృష్ణ మండలం ఉప సర్పంచ్‌ల ఫోరాన్ని రాష్ట్ర అధ్యక్షులు బోట్ల కార్తీక్ ఆదేశాల మేరకు నారాయణ పేట్ జిల్లా అధ్యక్షులు మ్యాతరి గోపాల్, జిల్లా అధికార ప్రతినిధి మాలరాజు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కృష్ణ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షుడు డి శ్రీనివాస్, ఉపఅధ్యక్షులు రేష్మా, వర్కింగ్ ప్రెసిడెంట్ జి రమేష్, ప్రధాన కార్యదర్శి జి.రంగమ్మ, కోశాధికారి రిక్కిం తయాప్ప, షాబిభాయ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు డి శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని ఉపసర్పంచులకు ఎలాంటి సమాసం వచ్చినా ముందుండి పోరాడుతానన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉప సర్పంచులు, మాగనూర్ ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి, రైతు భీమా కొనసాగించాలి

- బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శాంతియుత నిరసన



**రేవల్లి, ఆగస్టు 28 (జనంసాక్షి):** ప్రజల సంక్షేమం కోసం కేసిఆర్ తీసుకొని వచ్చిన ఆదర్శమైన పథకాలు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, రైతు భీమా లాంటి పథకాలు ప్రభుత్వం కోర్టు స్టే పేరుతో ప్రజలకు ఏగవేత కోసం చూస్తున్నారు. ఈ విదానాన్ని ఎండగడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ క్వ్యకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశానుసారం మంగళవారం ఏదుల మండల కేంద్రంలో ఏదుల మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శాంతియుతంగా నిరసన చేసి ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ సర్పంచులు దొడ్డ రాములు, రమేష్ యాదవ్, మాజీ యంపిటిసి రాజు రెడ్డి, నాయకులు అబ్దుల్ మహమూద్, విజయ్ మోహన్, ప్రవీణ్ రెడ్డి, కృపాకర్ రెడ్డి, ఆంజనేయులు, తలారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల పథకాలు రద్దుచేయాలని చూస్తే ప్రజలు తిరగబడతారు: మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

- కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కొనసాగించాలి
- కేసీఆర్ పేరును ప్రజల మనసులో నుండి తొలగించలేవు
- ప్రజల కోసం ఉద్యమం ఉధృతం చేస్తాం





**మహబూబ్‌నగర్ బ్యూరో ఆగస్టు 18(జనంసాక్షి):** పేదింటి ఆడపిల్ల పెండ్లికి ఆసరాగా ఉండాలని కేసీఆర్ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని అమలు చేశారని వాటిని రద్దు చేస్తే ఊరుకోం అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం పాలమూరు జిల్లా కేంద్రంలో తెలంగాణ చౌరస్తా లో ఈ పథకాలను కొనసాగించాలని కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల కోసం ఎంతో ప్రతిష్టాత్మకగా ప్రారంభించిన కల్యాణ లక్ష్మి , షాదీముబారక్ పథకాలను రద్దు చేయాలనే కుట్ర జరుగుతుందని రద్దు చేస్తే చూస్తూ ఉరుకోబోమని అయన విమర్శించారు . ఇంట్లో ఉన్న అందరికి పెన్షన్ ఇస్తామని. చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆ పథకాలపై నోరు విప్పడం లేదన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం అమలు చేయకూడదని కోర్టు కేసు సాకుగా చూపిస్తున్నారు. ప్రభుత్వం న్యాయ పరంగా ముందుకు వెళ్లకుండా ఆడబిడ్డలకు ఆర్థిక భరోసానిచ్చే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిరంతరం కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు . రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని అబద్ధపు మాటలు, తప్పుడు వాగ్దానాలతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది అని మండిపడ్డారు. హైకోర్టులో ప్రభుత్వం సరైన కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయకపోవడం వల్లే ఈ పథకాలపై స్టే వచ్చిందని, ఇప్పుడు ఆ కోర్టు తీర్పును సాకుగా చూపిస్తూ పేదల పథకాలను శాశ్వతంగా రద్దు చేసేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నుతోందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. పేదల కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేద కుటుంబాల్లోని ఆడపిల్లల పెళ్లిళ్ళు భారం కాకూడదనే ఉద్దేశంతో రూ. 1,0,116 ఆర్థిక సహాయాన్ని అందించేలా ఈ విప్లవాత్మక పథకాన్ని తెచ్చారని గుర్తుచేశారు. ఈ పథకం ద్వారా తెలంగాణలో బాల్య వివాహాలు తగ్గడమే కాకుండా, లక్షలాది కుటుంబాలకు ఆసరా లభించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిందని, కానీ ఇప్పుడు ఉన్న పథకాన్నే ఎత్తేసేందుకు ప్రయత్నించడం దుర్మార్గమని దుయ్యబట్టారు. మహిళల భద్రత గాలి కొదిలేశారు. బీఆర్ఎస్ హయాంలో మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యతనిచ్చామని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయని, మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని అని అన్నారు. ఆ పథకాలను కొనసాగించకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తాం అని అన్నారు. లబ్ధిదారులకు వెంటనే పెండింగ్ నిధులను విడుదల చేయాలని, లేనిపక్షంలో మహిళలను పెద్ద ఎత్తున సమీకరించి కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చే వరకు రాష్ట్రవ్యాప్తంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, గంజి వెంకన్న, కేసీ నర్సింహులు, దేవేందర్ రెడ్డి, గణేష్ ముదిరాజ్, కౌన్సిలర్లు , కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర బీడీ కార్మికుల ధర్నా



**అమరచింత, ఆగస్టు 18 (జనంసాక్షి):** మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ల కోసం ఈనెల 15 నుంచి 31 తారీకు వరకు కొత్త వాళ్ల దరఖాస్తు చేసుకోమని ప్రజలకి పిలుపునిచ్చింది. ఇందులో బీడీ కార్మికులందరికీ ఆప్షన్ లేకపోవడంతో పింఛన్లు ఇవ్వాలని ఆగస్టు 20న వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకి బీడీ కార్మికులందరూ ఏకతాటిపై కదిలి రావాలని పిలుపునిచ్చారు. మంగళవారం నాడు అమరచింత కార్నర్ల దగ్గర తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ)ఆధ్వర్యంలో ప్రచారం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన దరఖాస్తు ఫారంలో బీడీ కార్మికుల నమోదు చేసుకోమనిఆదేశించకపోవడం శోచనీయమనిఅన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం 2014 తర్వాత నేటి వరకు పిఎఫ్ తో లింకుపెట్టి కొత్తగా ఒక్కరికీ కూడా పింఛన్ ఇవ్వలేదు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అందరికి పింఛను ఇస్తామని చెప్పి మూడుసంవత్సరాల తర్వాత దరఖాస్తు తీసుకుంటున్న ఇందులో బీడీ కార్మికుల్ని మరిచి పోయినట్లు వ్యవహరించింది బీడీ కార్మికులను గుర్తించకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు. కొత్తగా దరఖాస్తు తీసుకుంటున్నా ఫారం సవరించి బీడీచేస్తున్న అందరికిపింఛన్లు ఇవ్వడానికి ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండువేల ఫించన్లు 4000 చేస్తా అని కూడా మాట తప్పారు. ఇచ్చిన మాట ప్రకారం తక్షణమేపెంచాలనిడిమాండ్ చేశారు. ఆగస్టు20న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకి బీడీ కార్మికులు అందరూ అధిక సంఖ్యలో కదిలి రావాలని కార్మిక వర్గాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో. టి.యు. సి..ఐ. జిల్లా ప్రధాన కార్యదర్శి పి. అరుణ్ కుమార్, జిల్లాఉపాధ్యక్షులు సి.రాజు, జిల్లా నాయకులు కురుమన్న, బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు వరప్రసాద్, వెంకటేష్, తాయప్ప కురుమక్క మన్నెమ్మ, తహెరా బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత వ్యవసాయంతో రైతులకు అధిక ఆదాయం

- పంటల మార్పిడిపై రైతులకు అవగాహన




**తెలకపల్లి, ఆగస్టు 18 (జనంసాక్షి):** మండల పరిధిలోని దాసుపల్లి గ్రామ రైతు వేదికలో మంగళవారం ఆత్మ వారి సౌజన్యంతో రైతులకు సమీకృత వ్యవసాయం, పంటల మార్పిడిపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి పి.నర్మద తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు విత్తనాలు, ఎరువుల వినియోగం, పంటలకు సరైన సమయంలో సరైన పద్ధతిలో నీటిని అందించే విధానాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితుల్లో రైతులు పంటల సాగులో ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ నీటితో, తక్కువ కాలపరిమితిలో సాగయ్యే చిరుధాన్యాలు, మినుములు, పెసర్లు, ఉలవలు వంటి పంటలను సాగు చేయాలని సూచించారు. పంటల మార్పిడితో పాటు కూరగాయలు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల వైపు కూడా రైతులు మొగ్గు చూపాలని సూచించారు. ప్రస్తుతం పత్తి పంటలో కనిపిస్తున్న చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. పంటల సాగులో శాస్త్రీయ పద్ధతులను పాటించడం ద్వారా పెట్టుబడి ఖర్చులను తగ్గించుకుని, అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీకే పాలెం సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ శైల, మండల వ్యవసాయ అధికారి పి. నర్మద రైతులకు పలు సూచనలు చేశారు. వ్యవసాయ విస్తరణ అధికారులు రాధిక, శివకృష్ణతో పాటు దాసుపల్లి గ్రామ రైతులు వీరారెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి



**అల్లాదుర్గం ఆగస్టు 18 (జనంసాక్షి):** మండల పరిధిలోని గడి పెద్దాపూర్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.



**ఆత్మకూర్, ఆగస్టు 18(జనంసాక్షి):** ఆత్మకూరు పట్టణంలో గోండు రాజు, స్వాతంత్ర్య యోధుడు సర్దార్ పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ఆత్మకూరు, అమరచింత ఉమ్మడి మండలాల గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు తిరుపతయ్య గౌడ్, జనరల్ సెక్రెటరీ ఖాజీపూర్ వెంకటేష్, కోశాధికారి మేడిపల్లి నరసింహులు గౌడ్ తో పాటు గౌడ సంఘం నాయకులు గణేష్ గౌడ్, కృష్ణయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



**ఉర్కొండ, ఆగస్టు 18 (జనంసాక్షి):** బహుజనుల పోరాటయోధుడు తెలంగాణ వీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గౌడ సంఘం మండల నాయకులు అన్నారు.
మంగళవారం రోజు ఉర్కొండ మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



**ధన్వాడ, ఆగస్టు 18 (జనంసాక్షి):** బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, మొగలాయి పాలకుల దౌర్జన్యాలను ఎదిరించిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ధన్వాడ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక జొన్నలగడ్డ ఆంజనేయస్వామి దేవాలయంలో పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రజల హక్కుల కోసం రాజ్యాంగం, చట్టాలు లేని కాలంలోనే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాడారని కొనియాడారు.



**నారాయణపేట ఆగస్టు 18(జనంసాక్షి):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయమని నారాయణపేట జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్ అన్నారు. పాపన్న జయంతి సందర్భంగా దామరగిద్ద మండలం బాపన్‌పల్లిలో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా నాయకులు రంగయ్య గౌడ్, మైపాల్ గౌడ్, వై. సంతోష్, వై. రాములు, చిన్న నల్ల మాణిక్యప్ప, గ్రామ యువ కులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



**జడ్చర్ల, ఆగస్టు 18 (జనంసాక్షి):** బహుజనుల ఆత్మగౌరవం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని వక్తలు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ పరిధిలోని బీజేపీ పట్టణ కార్యాలయంలో, బాదేపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



**పాపన్నపేట,ఆగస్టు 18 (జనంసాక్షి) :** మండల వ్యాప్తంగా నార్సింగి,కొత్తపల్లి, ఎల్లాపూర్‌లో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 376వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. నార్సింగి గ్రామంలోని పాపన్నగౌడ్ విగ్రహానికి ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,గౌడ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బహుజనుల హక్కుల కోసం పోరాడిన తొలి తెలుగు రాజ్య స్థాపకుడి ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలన్నారు.



**నర్సాపూర్ ఆగస్టు 18 (జనంసాక్షి):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం నర్సాపూర్ పట్టణంలో ఆయన విగ్రహానికి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రిజ్వాన్, పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, ప్రశాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**కొండపాక, ఆగస్టు18(జనంసాక్షి):** లకొండపాక మండల పరిధిలోని వెల్ కట్ట, అంకిరెడ్డి పల్లె లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 376వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు కొయ్యడ వెంకటేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి గున్నాల వెంకటేశం గౌడ్, సంయుక్త కార్యదర్శి కోల కిష్టయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి సుంకరి రమేష్ గౌడ్, కార్యవర్గ సభ్యులు మేర్గ రాములు గౌడ్, కార్యవర్గ సభ్యులు నరిగొవ్వుల లింగం గౌడ్, మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



**వెల్దుర్తి ఆగస్టు 18 (జనంసాక్షి):** బహుజనుల ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న 367 జయంతి వేడుకలు వెల్దుర్తి మండల వ్యాప్తంగా మంగళవారం రోజు ఘనంగా నిర్వహించారు. వెల్దుర్తి గౌడ కులస్తులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ల తప్ప అన్న నినాదాన్ని నమ్మిన వ్యక్తి ఆయన బహుజనుల గుండెల్లో చిరస్మరణీయుడైన ప్రభుత్వాలు ఆయన జీవిత చరిత్రను విద్యార్థులకు పాఠ్యపుస్తకాలలో పొందుపరచాలని యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని జీవించాలని గ్రామ గ్రామాన ఆయన విగ్రహాలను ఏర్పాటు చేసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడు తున్నారు. ఈ కార్యక్రమంలో హనుమాద్రి బాలా గౌడ్ శకారం వెంకటేష్ గౌడ్ అంగడిపేట రమేష్ గౌడ్ నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



**టేక్మాల్,ఆగస్టు 18,(జనంసాక్షి):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుక లను టేక్మాల్ చౌరస్తాలో స్థానిక గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయ కొట్టి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రాజా గౌడ్, రాజేష్ గౌడ్, సందీప్ గౌడ్, సదాశివ గౌడ్, రాజు గౌడ్,సంగమేశ్వర్ గౌడ్, అన్న గౌడ్, సాయి గౌడ్, నాగేష్ గౌడ్, సంతోష్ గౌడ్, అంజా గౌడ్, బాలరాజ్ గౌడ్, విట్టల్ గౌడ్, దుర్గా గౌడ్ వీర గౌడ్ నరేష్ గౌడ్ ప్రేమ్ గౌడ్, పెంటా గౌడ్ శ్రీనివాస్ గౌడ్ , లచ్చా గౌడ్, సుధాకర్, రమేష్,వీరప్ప,నవీన్, భాస్కర్, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



**నంగునూరు, ఆగస్టు 18(జనంసాక్షి):** నంగునూరు మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న 376 వ జయంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కోలా రమేష్ గౌడ్ మాట్లాడుతూ సబ్బండ వర్గాలకు రాజకీయ సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచింది. తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి ధీరత్వానికి ఒక ప్రతీక నాటి కాలంలో అన్ని వర్గాలను రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలని ప్రజాస్వామ్యక స్ఫూర్తితో చేసిన పోరాటం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సనాధుల బాలపోచయ్య, ఉప సర్పంచ్ ల పోరం రాష్ట్ర కార్యదర్శి కోల శ్రీధర్ గౌడ్, గౌడ సంఘం నాయకులు జాగీరు ఎల్ల గౌడ్, బూరుగు నర్సింలు గౌడ్, మల్లేశం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



**మెదక్ టౌన్, ఆగస్టు 18 (జనంసాక్షి):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతిని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా పదాధికారులు, జిల్లా నాయకులు, మండల, పట్టణ అధ్యక్షులు, సర్పంచులు, కౌన్సిలర్లు, వివిధ మోర్చాల నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘనంగా నివాళులర్పించారు.



**మెదక్ టౌన్, ఆగస్టు 18, (జనంసాక్షి)** మెదక్‌లో బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన వీరుడు, సామాజిక సమానత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ కానుగ భూపతి రాజు, కాంగ్రెస్ నాయకులు మన్సూర్, సంపత్, మంగ రమేష్ గౌడ్, దొంతి ముత్యాగౌడ్, పూసలం సంతోష్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు, కార్యకర్తలు పాపన్న గౌడ్ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



**రాజోలి, ఆగస్టు 18 (జనంసాక్షి):** రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామ శివారులోని మారెమ్మ దేవత ఆలయం సమీపంలో మంగళవారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. డ్రైవర్లు నాయకి వెంకటేశ్, షేక్షావలి ఎలాంటి ప్రభుత్వ అనుమతి పత్రాలు చూపకపోవడంతో ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కానిస్టేబుల్ ఆంజనేయులు ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ ప్రేమ్‌కుమార్ కేసు నమోదు చేశారు.

# పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి: వార్డ్ మెంబర్ పురుగుల లాలయ్య



**వెల్దండ, ఆగస్ట్ 18 (జనంసాక్షి):** మండల పరిధిలోని చెర్కూర్ గ్రామపంచాయితీ పరిధిలోని ఎనిమిదో వార్డులో మంగళవారం వార్డ్ మెంబర్ పురుగుల లాలయ్య పాత ఇళ్ల ప్రాంగణాల వద్ద పేరుకుపోయిన పిచ్చి మొక్కలు,ముళ్ళ పొదలు చెత్తాచెదారాన్ని ఆయనే స్వయంగా పారపట్టి తొలగించారు, అనంతరం వార్డు మెంబర్లు పురుగుల లాలయ్య మాట్లాడుతూ వర్షాకాలం పరిసరాలు పరిశుభ్రత దృష్ట్యా దోమలు వ్యాపించకుండా, సంక్రమించకుండా ఉండేందుకు ముందస్తుగా ఈ పరిశుద్ధ పనులు చేపట్టినట్లు తెలిపారు, అలాగే గ్రామస్తులు కూడా తమ ఇండ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని చెత్తను నిల్వ ఉంచకుండా గ్రామపంచాయితీ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# తాసిల్దారును ఘనంగా సన్మానించిన సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు



**వెల్దండ, ఆగస్ట్ 18 (జనంసాక్షి):** ఉత్తమ తాసిల్దారుగా అవార్డు పొందిన కార్తీక్ కుమారు ను మంగళవారం మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద చెర్కూర్ గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు ఆధ్వర్యంలో తాసిల్దారును పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలకు అంకితభావంతో సేవలు అందిస్తూ, ఉత్తమ అధికారిగా గుర్తింపు పొందడం అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సేవా నిరతిని కొనసాగించాలని ఆకాంక్షించారు,అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి అవార్డు అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పారదర్శకంగా కృషి చేస్తానని,ఈ గుర్తింపు తనపై బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి భీమయ్య గౌడ్,ఉప సర్పంచ్ కొండల్, వార్డు మెంబర్లు పురుగుల లాలయ్య, సామ కుమారస్వామి, గొర్రె జంగయ్య, కేశమోని జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాము పట్టివేత...



**గాంధీనగర్,(జనంసాక్షి):** వాతావరణం అనుకూలం లేక సరైన సమయానికి వర్షాలు కురవకపోవడంతో... అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో పాములు సంచరిస్తున్నాయి. తాజాగా పట్టణంలోని గాంధీ నగర్ లో ఒక నివాసంలో పాము దూరింది దీంతో పాము పట్టుకొని నరేష్ అనే వ్యక్తికి సమాచారం అందించడంతో ఆ నివాసం దగ్గరికి చేరుకొని పామును పట్టుకున్నారు.. దీంతో చుట్టుపక్కల స్థానికులు ఊపిరిపించుకున్నారు.. అయితే పలు కాలనీలో రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ పొదలు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో పాములకు అవాసంగా మారాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పలు కాలనీలో పర్యేక్షించి ముళ్ళపొదలను తొలగించి సమస్య పరిష్కరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి: ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి బ్యూరో, ఆగస్టు 18 (జనంసాక్షి):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా వనపర్తి నంది హిల్స్‌లోని తన నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, ధైర్య సాహసాలకు ప్రతీకగా నిలిచిన గొప్ప ప్రజా యోధుడని కొనియాడారు. సామాన్య కుటుంబం నుంచి ఎదిగిన పాపన్న గౌడ్ ఆనాటి అణచివేత, దోపిడీ, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడి ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు.సామాన్య ప్రజలను ఏకం చేసి వారికి అండగా నిలిచిన పాపన్న గౌడ్ బలహీన వర్గాల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారని అన్నారు. ప్రజల హక్కులు, స్వేచ్ఛ, ఆత్మ గౌరవం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. తెలంగాణ గడ్డపై ప్రజల కోసం పోరాడిన వీరుల చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే



మేఘారెడ్డి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు, పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై బీఆర్ఎస్ నిరసన

**గోపాల్‌పేట, ఆగస్టు 18 (జనంసాక్షి):** కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ గోపాల్‌పేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో ప్రారంభించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, రైతుబీమా, రైతుబంధు వంటి పథకాలను సక్రమంగా అమలు చేయకుండా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, ఇప్పటికే అమలులో ఉన్న సంక్షేమ పథకాలను ఎత్తివేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మహిళలకు నెలకు రూ.2,500, స్కూటీలు, రూ.500కే గ్యాస్ సిలిండర్, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసా



గించకపోతే ప్రజల తరపున మరిన్ని ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ప్రజా సంక్షేమానికి సంబంధించిన పథకాలను కొనసాగించి అర్హులైన వారికి ప్రయోజనం అందించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు స్వప్న, శేఖరెడ్డి, శేఖర్‌గౌడ్, ఉపసర్పంచులు కేశవులు, శివాజీ, రాజేష్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ గ్రామాల బీఆర్ఎస్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు డిమాండ్
- కుటుంబాన్ని పరామర్శించిన సీపీఎం జిల్లా బృందం

**తెలకపల్లి, ఆగస్టు 18 (జనంసాక్షి):** మండల పరిధిలోని గట్టురాయి పాకుల గ్రామంలో అప్పుల బాధతో సోమవారం ఆత్మహత్య చేసుకున్న రైతు చల్ల సుబ్బయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఎం జిల్లా బృందం రైతు కుటుంబాన్ని పరామర్శించింది. ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ.. ఈ ఏడాది వర్షాలు బాగా కురుస్తాయనే ఆశతో తనకున్న ఐదు ఎకరాల పొలంతో పాటు మరో ఏడు ఎకరాలను కౌలుకు తీసుకుని నాలుగు ఎకరాల్లో పత్తి, మూడు ఎకరాల్లో వరి సాగు చేశారని తెలిపారు. వ్యవసాయ పనుల విస్తరణ కోసం హార్వెస్టర్ ట్రాక్టర్‌ను కూడా తీసుకున్నారని, దీంతో మొత్తం రూ.30 లక్షల వరకు అప్పులు కావడంతో ఆర్థిక ఇబ్బందులు, అప్పుల బాధను భరించలేక ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందారని పేర్కొన్నారు. రైతు కుటుంబ పరిస్థితిని దృష్టిలో



ఉంచుకుని స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ తక్షణమే కుటుంబాన్ని పరామర్శించి, రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియాను చెల్లించాలని పర్వతాలు ప్రభుత్వాన్ని కోరారు. కుటుంబానికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం. శ్రీనివాసులు, సీపీఎం జిల్లా నాయకులు నాగపూర్ మధు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి మండల అభివృద్ధికి ముఖ్యమంత్రిని కలిసిన సర్పంచులు, నాయకులు

**కొత్తపల్లి ఆగస్టు 18 (జనంసాక్షి):** కొత్తపల్లి మండల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా మండలానికి చెందిన సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. సుమారు 100 మంది నాయకులు ముఖ్యమంత్రిని కలిసి మండల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మండలంలో రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధితో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాలని కోరారు. మండలంలోని విద్యా రంగ అభివృద్ధికి అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం రూ.7 కోట్లు మంజూరు చేయడం జరిగిందని నాయకులు తెలిపారు. అలాగే అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి రూ.2.80 కోట్లు, నందిగామ గ్రామంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మొత్తంగా రూ.10.10 కోట్ల మేర నిధులు మంజూరు కావడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కొత్తపల్లి మండ



లాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నుంచి మరింత సహకారం అందించాలని నాయకులు ముఖ్యమంత్రిని కోరారు. మండల ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రమేష్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, నిర్జింత, దుప్పటికట్టు తిరుపతిరెడ్డి, బొబ్బిలి కొత్తపల్లి మధుసూదన్‌రెడ్డి, నరసింహారెడ్డి, తిమ్మారెడ్డిపల్లి, గోకుల్‌నగర్ సర్పంచ్ మిరెన్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో 55లక్షల వ్యయంతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమిపూజ చేసిన మంత్రి వాకిటి



**నర్వ 18 ఆగస్టు (జనంసాక్షి):** మండల కేంద్రంలో గల కస్తూర్బ గాంధీ పాఠశాలలో 55 లక్షలతో అదనపు తరగతి గదులకు మంత్రి వాకిటి శ్రీహరి,భూమిపూజ చేశారు. చదువు మాత్రమే మీభవిష్యత్ ను మార్చి వేస్తుందని స్పష్టం చేశారు. ఈసందర్భంగా విద్యార్థులనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థులకు మెరుగైన వసతులు, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం సమకూరుస్తోందని తెలిపారు. అదనపు తరగతి గదుల నిర్మాణంతో విద్యార్థులకు మరింత సౌకర్యవంతమైన బోధన అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. మీ పై మీ తల్లిదండ్రులు చాలా ఆశలు పెట్టుకున్నారని, కష్టపడి చదవాలని అన్నారు.ఐఏఎస్ లు,ఐపీస్ లు చాలా వరకు అందరూ గవర్నమెంట్ స్కూల్ నుండి వచ్చిన వారే ఉంటరాని గుర్తు చేశారు. మీరు ఒకరి దగ్గర ఉద్యోగం చేసే స్థాయిలో ఉండకుండా ఒకరికి ఉద్యోగం ఇచ్చే స్థాయిలో ఉండాలన్నారు.మీకోసం ప్రభుత్వం చాలా ఖర్చు పెడుతుందని విద్యార్థులను ఉద్దేశించి మంత్రి తెలిపారు.

గవర్నమెంట్ స్కూల్‌లోనే మంచి ప్రతిభ ఉన్న ఉపాధ్యాయులు ఉంటారని స్పష్టం చేశారు.ప్రజా ప్రభుత్వం వచ్చాక చాలా మంది గవర్నమెంట్ స్కూల్‌లో సీట్‌కోసం వెయిట్ చేస్తున్నారన్నారు.చదువు మాత్రమేమీ భవిష్యత్ను మీతల రాతను మార్చి వేస్తుందని మంత్రి పేర్కొన్నారు.విద్యార్థులకు డైట్ చార్జెస్,కాస్మెటిక్ చార్జెస్ ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు.విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా రాణించాలని అభిప్రాయపడ్డారు.వచ్చిన అవకాశన్ని అంది పుచ్చుకోవాలని విద్యార్థులకు స్పష్టం చేశారు.బాలికల విద్యకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం నర్వలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు పూజలు నిర్వహించారు,ఈకార్యక్రమంలో ఎమ్మార్వో మల్లారెడ్డి,ఎంపీడీఓ శ్రీనివాస్, పాఠశాల యాజమాన్యం, నర్వ సర్పంచ్ హన్మంత్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి,ప్రజాప్రతినిధులు, అధికారులు, పాఠశాల సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జీవో 97 రద్దు చేయాలి - గద్వాల పాలిటెక్నిక్ విద్యార్థుల నిరసన



**గద్వాల, ఆగస్టు 18 (జనంసాక్షి):** ప్రస్తుత సాంకేతిక విద్యా వ్యవస్థను యథాతథంగా కొనసాగించాలని, ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గద్వాల ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు మంగళవారం కలెక్టరేట్ ముందు నిరసన చేపట్టారు.పేద విద్యార్థులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన సాంకేతిక విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను ప్రైవేట్ సంస్థల్లో విలీనం చేయడం సరికాదని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు.జీవో 97 ద్వారా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను మూసివేసి ప్రైవేట్ కళాశాలలకు అప్పగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. దీనివల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు ఇంజినీర్ కావాలనే కలలు కల్లలవుతాయని ఆందోళన చెందారు.ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టివేయబడుతుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సాంకేతిక విద్యను వ్యాపారంగా మార్చవద్దని, ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే జీవో 97ను ఉపసంహరించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా "జీవో 97 రద్దు చేయాలి", "ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలు కాపాడాలి" అంటూ నినాదాలు చేశారు.అనంతరం విద్యార్థులు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ నిరసనలో పాలిటెక్నిక్ విద్యార్థులు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్పంచులు గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి: ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి





**ధరూర్, ఆగస్టు 18 (జనంసాక్షి):** గ్రామాల సమగ్ర అభివృద్ధికి సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సూచించారు. సోమవారం ధరూర్ మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ)పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు.

గ్రామాల్లో పారిశుద్ధ్యం, పచ్చదనం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గతంలో నిర్మించిన వైకుంఠధామాలు, రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు నేటికీ సర్పంచుల పనితీరుకు నిదర్శనంగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, మహిళా భవనాలు, వ్యవసాయ గోదాముల నిర్మాణంపై దృష్టి సారించాలని సూచించారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే అన్నారు. గ్రామాభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

# ఐఐటీ జోధ్‌పూర్‌లో ఏరోస్పేస్ ఇంజినీరింగ్ సీటు

- **జేఈఈ మెయిన్స్‌లో 99 పర్సంటైల్.. రాష్ట్రస్థాయిలో నాలుగో ర్యాంకు**



**కల్వకుర్తి,ఆగస్టు 18ఆగస్టు18,(జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం ఎల్లికల్ గ్రామానికి చెందిన అంకురి రోహిత్ శర్మ ప్రతిష్ఠాత్మక ఐఐటీ జోధ్‌పూర్‌లో ఏరోస్పేస్ ఇంజినీరింగ్ సీటు సాధించాడు. జేఈఈ మెయిన్స్‌లో 99 పర్సంటైల్ సాధించి రాష్ట్రస్థాయిలో నాలుగో ర్యాంకు పొందాడు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో 1800 ర్యాంకు సాధించి ఐఐటీలో ప్రవేశం పొందాడు.

రోహిత్ శర్మ కల్వకుర్తిలోని కృష్ణవేణి హైస్కూల్‌లో పదో తరగతి వరకు విద్యాభ్యాసం చేశాడు. ఎస్ఎస్‌సీలో 95 శాతం మార్కులతో మండల టాపర్‌గా నిలిచాడు. అనంతరం రంగారెడ్డి జిల్లాలోని నారాయణ కళాశాలలో ఎంపీసీ చదివాడు. చిన్ననాటి నుంచే ఇన్నోవేషన్, క్రియేటివిటీపై ఆసక్తి పెంచుకున్న రోహిత్.. భవిష్యత్తులో శాస్త్రవేత్తగా ఎదగాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాడు. ఇస్రోలో శాస్త్రవేత్తగా పనిచేయడమే తన లక్ష్యమని, తల్లిదండ్రుల కలను తప్పకుండా నెరవేరుస్తానని రోహిత్ శర్మ తెలిపాడు.అతని ప్రతిభను కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు,గ్రామస్థులు అభినందించారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ



**అచ్చంపేట, ఆగస్టు 18 (జనంసాక్షి):** మండల పరిధిలోని గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలుర)ను జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులు, భోజనం, విద్యాబోధన, పారిశుద్ధ్యం, స్టోర్‌రూమ్‌లోని సరుకుల నిల్వ తదితర అంశాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా అధికారులు విద్యార్థుల సంఖ్య, వారి హాజరు వివరాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, భోజనంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై వారిని నేరుగా అడిగి తెలుసుకున్నారు.

పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులపై వివరాలు సేకరించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రతను కాపాడాలని ఆదేశించారు.

అనంతరం పాఠశాల స్టోర్‌రూమ్‌ను పరిశీలించి అక్కడ నిల్వ ఉన్న సరుకులు, ఆహార ధాన్యాల వివరాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు సరఫరా చేసే ఆహార పదార్థాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సిబ్బందికి సూచించారు. పాఠశాల భవనాలు, విద్యార్థుల వసతి గదులు, ఇతర సౌకర్యాలను కూడా అధికారులు పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. తనిఖీ సందర్భంగా పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదర్శవంతమైన జీవితంపై రోల్ మోడల్ అవగాహన సదస్సు



**నవాబ్‌పేట, ఆగస్టు 18(జనంసాక్షి):** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ZPHS) నవాబ్‌పేటలో 'ఆదర్శవంతమైన జీవితం ఎలా ఉండాలి' అనే అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖాధికారి (MEO) శ్రీ నాగ్య నాయక్, గ్రామ సర్పంచ్ శ్రీమతి గీతారాణి హాజరయ్యారు. సమాజంలో ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా విద్యార్థులు ఉన్నతమైన విలువలతో కూడిన ఆదర్శవంతమైన జీవితాన్ని ఎలా అలవర్చుకోవాలో ఈ సందర్భంగా వారు వివరించారు. తీగలపల్లి పాఠశాల ఉత్తమ ఉపాధ్యాయురాలు శ్రీమతి అరుంధతి ఈ కార్యక్రమానికి రోల్ మోడల్‌గా నిలిచారు. ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెస్తూ ఆమె సాగిస్తున్న ఆదర్శవంతమైన ప్రయాణాన్ని సభలో ప్రశంసించారు. ఈ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత వారిపైనే ఉందని వక్తలు కొనియాడారు. ఈ విద్యా విషయక, సామాజిక అవగాహన సదస్సులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



**నాగర్‌కర్నూల్, ఆగస్టు 18 (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప వీరుడు, ప్రజా నాయకుడు అని కొనియాడారు. సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రజల హక్కులు, సామాజిక న్యాయం కోసం పాపన్న గౌడ్ చూపిన ధైర్యసాహసాలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అకస్మిక తనిఖీ

- విధులకు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- డిఎంహెచ్ఓ డాక్టర్. సంధ్యా కిరణ్ మై



**మల్దకల్, ఆగస్టు 18 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆరోగ్య మహిళ కార్యక్రమం డెలివరీలు, సీజనల్ వ్యాధులు,తనిఖీలో ప్రత్యేకం గా సమీక్షించారు, క్షేత్రస్థాయిలో అన్ని గ్రామాలలో వారానికి రెండుసార్లు డ్రై డే కార్యక్రమంనిర్వహించాలని, ప్రతిరోజు ఫీవర్ సర్వేలు చేయాలని అనుమానిత జ్వరాలను వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపాలని సూచించారు.ప్రసూతి సేవలు క్రమం తప్పకుండా గర్భిణీలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఇవ్వాలని,డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరగాలని తెలిపారు. ఇప్పటివరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 20 గర్భిణీలకు డెలివరీలు అయినందుకు డాక్టర్ఉష రాణిని సేవలను అభినందిస్తూ ఇంకా డెలివరీలు పెంచాలని సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన గర్భిణీలను పరీక్షించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోక్షేత్రస్థాయిలో అందరూ సిబ్బంది సమయపాలన పాటించాలని లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉషారాణి, డాక్టర్ జయమ్మ,డిపి హెచ్ఎన్,వరలక్ష్మి,సూపర్వైజర్లుసత్యమ్మ, శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ నెల 20న బాలానగర్ మండల సర్వసభ్య సమావేశం!



బాలానగర్, ఆగస్టు 18(జనంసాక్షి): మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండలం, ఈ నెల 20వ తేదీన బాలానగర్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు మండల ఎంపీడీవో అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. గతంలో సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీలు పాల్గొనేవారు. ప్రస్తుతం ఎంపీటీసీలు లేకపోవడంతో వారి స్థానంలో సర్పంచులు హాజరు కానున్నారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు పాల్గొంటారు. గ్రామీణ సమస్యలపై చర్చించే అవకాశం ఉంది.

# ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు సర్పంచ్ గుమ్మల్ల వెంకటేశ్వర్ రెడ్డి ప్రజావాణిలో ఫిర్యాదు!



**బాలానగర్, ఆగస్టు 18(జనంసాక్షి):** ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించి ప్రజా అవసరాలకు వినియోగించాలని కోరుతూ బాలానగర్ గ్రామ సర్పంచ్ గుమ్మల్ల వెంకటేశ్వర్ రెడ్డి సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. బాలానగర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలం, భవనాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని గ్రామపంచాయతీకి అప్పగించాలని ఆయన వినతిపత్రంలో కోరారు.

**ఆక్రమణలపై ఆరోపణలు...**

గత ప్రభుత్వ హయాంలో కొందరు బి అర్ ఎస్,నాయకులు ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టారని సర్పంచ్ ఆరోపించారు. ప్రభుత్వానికి చెందిన విలువైన స్థలాలు, భవనాలు అన్యాక్రాంతం కాకుండా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం వినియోగంలో లేని భవనాలను పరిశీలించి వాటిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని ప్రజలకు ఉపయోగపడే విధంగా వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు ఆదర్శనీయం



**ఉప్పునుంతల, (జనంసాక్షి):** మండల కేంద్రం అయినా ఉప్పునుంతల్లో మండల బీసీ సెల్ అధ్యక్షుడు మద్ది తిరుపతయ్య గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పునుంతల గ్రామ సర్పంచ్ చింతగాళ్ల శ్రీనివాసులు హాజరై సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ శైలజ వెంకటయ్య, యువజన కాంగ్రెస్ మండల ఇన్‌చార్జి అంతటి శేఖర్ గౌడ్, గుద్దటి రాజమౌళి, రక్త శంకర్ గౌడ్, బచ్చన గౌడ్, మల్లయ్య గౌడ్, ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నానో యూరియా అమ్మకాలు పెరగాలి: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

- ఆయిల్ పామ్ పంటలతో మంచి ఆదాయం





**మల్దకల్, ఆగస్టు 18(జనంసాక్షి):** యూరియాను అధిక మొత్తంలో వినియోగిస్తుండడంతో వ్యవసాయ క్షేత్రాలు సారవంతతను కోల్పోతున్నాయని, అన్నదాతలు నానో యూరియా ఎక్కువగా వినియోగించేలా వాటి అమ్మకాలు పెరగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.మంగళవారం మల్దకల్ మండల కేంద్రంలోని మన గ్రోమోర్, రైతు అగ్రో ట్రేడర్స్ దుకాణాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ రకాల విత్తనాలు,ఎరువుల విక్రయాలు,వాటి ధరల గురించి నిర్వాహకులతో మాట్లాడారు.వివిధ స్టాక్ రిజిస్టర్ లను, పెస్టిసైడ్స్ నిల్వలను పరిశీలించారు. రైతులు ఎక్కువగా నానో యూరియా వినియోగించేలా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఎల్ నినో నేపథ్యంలో వర్షాలు తక్కువగా కురుస్తుండడంతో రైతులు వరికి బదులుగా ఆరుతడి పంటలైన కూరగాయలు, తదితర సాగుపై ఎక్కువగా దృష్టి సారించేలా ప్రోత్సహించాలన్నారు. పెస్టిసైడ్స్, సీడ్స్, ఫర్టిలైజర్స్ దుకాణాలను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. జిల్లా కలెక్టర్ అంతకుముందు అమరవాయి,పెద్దొడ్డి గ్రామాల్లోని పలువురు రైతుల వ్యవసాయ క్షేత్రాల్లో పామ్ మొక్కలను అధికారులతో కలిసి నాటారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ క్షేత్రాల్లో అంతర పంటలుగా ఆరుతడి పంటలను సాగు చేసి కూడా అదనపు ఆదాయాన్ని పొందవచ్చన్నారు.జిల్లాలో పామ్ పంటల సాగు పెరిగేలా సంబంధిత అధికారులు రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రస్తుతం మార్కెట్లో ఆయిల్ పామ్ పంటలకు మంచి డిమాండ్ ఉండడంతో రైతులకు అధిక ఆదాయం వస్తుందని తెలిపారు. అనంతరం కలెక్టర్ సమీపంలోని నీటి కుంట,డ్రిప్ ఇరిగేషన్ యూనిట్ ను పరిశీలించారు.ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, ఉద్యానవన శాఖ అధికారి రాజ్ కుమార్, రాజశేఖర్,ఆయిల్ ఫేడ్ కార్పొరేషన్ అధికారులు కరుణశ్రీ,మంజునాథ్, అమరవాయి సర్పంచ్ కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ రంగన్న, అధికారులు తదితరులున్నారు.

# కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఆగవు...

- హరీష్ రావు తప్పుడు ఆరోపణలు నమ్మొద్దు
- ధర్నా చౌక్ ఎత్తేసినోళ్లు ధర్నాలు చేయడం సిగ్గు చేటు..
- మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి



**నంగునూరు ఆగస్టు 18 (జనంసాక్షి):** కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఆగబోవని హరీష్ రావు తప్పుడు ఆరోపణలు నమ్మొద్దని నంగునూర్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి స్పష్టం చేశారు. హైకోర్టు మధ్యం తర ఉత్తర్వులు ఇచ్చినంత మాత్రాన ప్రభుత్వం పథకాలను నిలిపివేయబోదని, కోర్టు ఇచ్చిన గడువులోపే కౌంటర్ దాఖలు చెయ్యనుందని తెలిపారు. మంగళవారం విలేకర్లతో మాట్లాడారు.

హైకోర్టు ఆదేశాలను ప్ర భుత్వం గౌరవిస్తుందని, అదే సమయంలో సమగ్ర కౌంటర్ అఫిడవిట్ ద్వారా పథకాల చట్టబద్ధత, రాజ్యాంగ బద్ధత, ప్రజా ప్రయోజనాన్ని కోర్టుకు వివరిస్తుందని చెప్పారు. పేదలకు నష్టం కలగకుండా న్యాయపరంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగిస్తుందని పేర్కొన్నారు. పథకాలను ఎత్తివేయాలనే ఆలోచన తమ ప్రభుత్వానికి లేదని,రెండేండ్లుగా ఎలాంటి అడ్డంకులు లేకుండా పథకాల నిధులను గ్రీన్ చానల్ ద్వారా విడుదల చేస్తున్నామని గుర్తుచేశారు.

**డివిజన్ బెంచు అప్పీల్..**

హరీష్ రావు ప్రొద్బలంతోనే విజయ్ గోపాల్ అనే న్యాయవాది ఈ పథకాలకు సంబంధించిన జీవోలను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారని ఆరోపించారు. దీంతో పథకాలను నిలిపివేయాలని మధ్యంతర ఉత్తర్వులు వచ్చాయని, దీనిపై డివిజన్ బెంచు అప్పీల్కు వెళ్తు న్నామని వివరించారు. సానుకూల నిర్ణయం వస్తుం దని ఆశిస్తున్నామన్నారు. ఈ పథకాలలో ఏమైనా న్యాయపరమైన లోపాలు ఉంటే అవి గత ప్రభుత్వం2014లో సరైన ఉత్తర్వులు ఇవ్వకపోవడం వల్లే తలె త్తాయని యాదగిరి ఆరోపించారు. అప్పట్లో పథకాలకు చట్టబద్ధత కల్పించి ఉంటే ప్రస్తుత పరిస్థితి వచ్చేది కాదని తెలిపారు. కౌంటర్ దాఖలులో అధికారుల లోపమా, ప్రభుత్వంలోని న్యాయపరమైన అంశాలను పరిశీలించే విభాగం లోపమా అనే విషయంపై ప్రభుత్వం విచారణ జరుపుతుందన్నారు.

**బీఆర్ఎస్ మొసలి కన్నీరు..**

హైకోర్టు స్టేను అడ్డుపెట్టుకుని హరీష్ రావు,బీఆర్ఎస్ పార్టీలు మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. స్టేపై ధర్నాలు చేస్తామని కేటీఆర్ ప్రకటించారని, నిజంగా ప్రజలపై ప్రేమ ఉంటే బీఆర్ ఎస్ తరఫున పిటిషన్లో ఇంప్లీడ్ కావొచ్చు కదా అని ప్రశ్నించారు. పథకాలపై రాజకీయాలు చేయడం అనవసరమన్నారు. గత పదేండ్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఎంతమందికి ఇండ్లు ఇచ్చారు. ఎంత మందికి ఉపాధి కల్పించారో చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు.నాడు వారి ప్రభుత్వంలో ధర్నా చౌక్ ఎత్తివేసినోళ్ల ఈ రోజు ధార్నాలు చెయ్యడం సిగ్గుచేటన్నారు.

# 376వ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

- "అన్యాయాన్ని ఎదిరించడమే పాపన్న బాట"
- శ్రీరంగాపూర్ లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 376వ జయంతి

**శ్రీరంగాపూర్, ఆగస్టు 19: (జనంసాక్షి):** బహుజనుల ఆత్మగౌరవ పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు మంగళవారం శ్రీరంగాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా జరిగాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజనుల ఆత్మగౌరవానికి, స్వాభిమానానికి ప్రతీక. అణచివేతకు వ్యతిరేకంగా కత్తి పట్టి పోరాడిన తొలిట బహుజన యోధుడు. పాపన్న చూపిన తెగువ, ధైర్యం నేటి యువతకు స్ఫూర్తి కావాలి అని అన్నారు. బహుజనుల ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పాపన్న చేసిన త్యాగాలను గుర్తు చేసుకుని, ఆయన ఆశయాలను ముందుకుతీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.శ్రీరంగాపూర్ మండల గౌడ



సంఘం అధ్యక్షులు నర్సన్ గౌడ్, నగరాల గోవర్ధన్ గౌడ్, జానంపేట మేఘనాథ్ గౌడ్, సింగల్ విండో అధ్యక్షుడు జగన్నాథం నాయుడు, ఆనంద రాజు, మహమ్మద్ సయ్యద్, వెంకటస్వామి, సుదర్శన్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, పర్వతాలు, మాజీ సర్పంచ్ లు సత్యం యాదవ్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

- **జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**



**మహబూబ్‌నగర్ అర్బన్ ఆగస్ట్ 18(జనంసాక్షి):** సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ నగరంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్‌లో నిర్వహించిన జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ తదితరులు పాల్గొని సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా పోరాడి, బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం కృషి చేసిన మహనీయుడు సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. అణగారిన వర్గాలకు సమాన హక్కులు, ఆత్మగౌరవం కల్పించాలనే లక్ష్యంతో ఆయన సాగించిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన ధైర్యసాహసాలు, ప్రజల కోసం చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ...** బహుజన రాజ్యాధికార సాధన కోసం పోరాడిన యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. అణగారిన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు.

**జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ...** ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన ధీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. ఆయన ధైర్యసాహసాలు, సామాజిక సమానత్వం కోసం చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, సీజే బెనహర్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే జయంతి వేడుకలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి



**నర్వ, ఆగష్టు18(జనంసాక్షి):** నర్వ మండల కేంద్రంలో ఎన్టిఆర్ విగ్రహం దగ్గర నాయకుడు,ప్రజల మనిషి,మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కొత్తకోట దయాకర్ రెడ్డి 73వ జయంతి సందర్భంగా చిత్రపటానికి మంత్రి వాకిటి శ్రీహరి,పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

జనం మెచ్చిన నాయకుడికి జయంతి స్మరణలు మీరు భౌతికంగా మన మధ్య లేకపోయినా,మీ ఆశయాలు,ఆత్మీయత, ప్రజాసేవ పట్ల మీకున్న తపన ఎప్పటికీ సజీవంగానే ఉంటాయని మహోన్నత ఆశయాల ప్రజా రథసారథి 73వ జయంతి వేళ నిరుపేదల పెన్నిధి, మచ్చలేని నాయ కుడని కొత్తకోట దయాకర్ రెడ్డికి మంత్రి వాకిటి శ్రీహరి మండల నాయకులు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆశించారు ఎదురు లేని నాయకుడని దయాకర్ రెడ్డిని కొనియాడారు.

## ఈ నెల 23 మాలల మహాధర్నాను విజయవంతం చేయండి



**సిద్దిపేట బ్యూరో, ఆగష్టు 18(జనంసాక్షి):**
ఎస్సి ల వర్గీకరణలో మాలలకు జరుగుతున్నా అన్యాయానికి నిరసనగ ఈ నెల 23న దుబ్బాకలో నిర్వహిస్తున్న మాలల మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాల మహానాడు దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి శ్రీరాములు పిలుపునిచ్చారు. మంగళవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హలో మాల చలో దుబ్బాక పోస్టర్ ఆవిష్కరణ చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న మాలలకు అన్యాయం జరుగడం సహించబొమన్నారువర్గీకరణ లో రోస్టర్ విధానం లో మాలలకు ఎనలేని అన్యాయం జరుగుతుందని, తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాడుతామనో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాల్వ నరేష్, మండల యాదగిరి, దారస్వామి పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తిదాయకం

- **బడుగు బలహీన వర్గాల హక్కులకై పోరాటం**
- **జయంతి కార్యక్రమంలో కలెక్టర్, ఎమ్మెల్యే**



**జోగులాంబ గద్వాల ప్రతినిధి, ఆగస్టు 18(జనంసాక్షి):** బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.మంగళవారం ఐడిఓసి ఆవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమంలో గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డితో కలిసి పాల్గొన్న కలెక్టర్, ఇతర అతిథులు పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న మొగలులను, గోల్కొండ నవాబులను ఎదిరించిన గొప్పవీరుడని కొనియాడారు. సర్దార్ పాపన్న గౌడ్ కేవలం ఒక వీరయోధుడే కాకుండా, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు పోరాడిన సంఘ సంస్కర్త అని పేర్కొన్నారు. సర్వాయి పాపన్న జయంతిని ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా నిర్వహించడం గర్వకారణమన్నారు. పేదల కోసం ఆయన చేసిన త్యాగం, దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా నడిపిన ఉద్యమం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధు మోహన్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ బాషా, జిల్లా అధికారులు, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ విజయభాస్కర్ రెడ్డి, గణపతి రెడ్డి, లింగాచారి, ఇతర అధికారులు, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది, గౌడ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు 100 శాతం హాజరు ఉండాలి

- **విద్యార్థుల మెమోలు నిలిపివేసిన ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకొని,వెంటనే విద్యార్థులకు మెమోలు జారీ చేయాలి**
- **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 18 (జనంసాక్షి);**
జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మండల విద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్‌ను సమర్థవంతంగా అమలు చేస్తూ, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ సహకారంతో విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించాలన్నారు.ఎఫ్ ఆర్ ఎస్ హాజరు 100 శాతం నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు,ఉపాధ్యాయులు ప్రతి రోజూ క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరయ్యేలా చూడాలన్నారు. ఉపాధ్యాయులు సెలవు తీసుకోవాల్సి వస్తే తప్పనిసరిగా సంబంధిత ఎంఈఓ లేదా డీఈఓ నుంచి ముందస్తు అనుమతి పొందాలని,అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్‌ను గణనీయంగా పెంచేలా క్షేత్రస్థాయిలో పని చేయాలన్నారు. హాస్టళ్లలో సీట్లు లభించని విద్యార్థులను గుర్తించి సమీపంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న డ్రాప్‌బాక్స్ అంశాలను పది రోజుల్లోగా క్లియర్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో డ్రాప్‌బాక్స్ క్లియరెన్స్ కోసం ఒక్కో పాఠశాలకు ఒక నోడల్ అధికారిని నియమించి, తరగతి వారీగా పర్యవేక్షణ చేయాలన్నారు.ఆధార్,అపార్ తదితర అంశాల్లో విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యల కారణాలను గుర్తించి నివేదిక సమర్పిస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. హైస్కూల్ విద్యార్థులు ఫిజిక్స్ వాల,అన్ అకాడమీ వంటి ఆన్‌లైన్ విద్యా వేదికల్లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసి,లాగిన్ అయ్యేలా చూడాలని సూచించారు.సంబంధిత పాఠ్యాంశాల వీడియోలను ఇంటి వద్ద వీక్షించేలా ప్రోత్సహించి విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించాలన్నారు. పీఎం శ్రీ పాఠశాలలకు వచ్చిన నిధులను పూర్తిస్థాయిలో పాఠశాల అభివృద్ధికి వినియోగించాలని, నిధులు తిరిగి వెళ్లకుండా అవసరమైన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత,పోషణ్ యాప్ నమోదు,ఆహార రిజిస్టర్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.ఎల్‌పీజీ సౌకర్యం ఉన్న పాఠశాలల వివరాలను పోషణ్ యాప్‌లో అప్‌డేట్ చేయడంతో పాటు, భోజనం నాణ్యతపై పాఠశాల కమిటీ అభిప్రాయాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పాములు వంటి విషపురుగులు పాఠశాల ప్రాంగణంలోకి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి పాఠశాలలో భద్రత,పరిశుభ్రతను పర్యవేక్షించేందుకు అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేయాలని సూచించారు.బవిత కేంద్రంలో నిర్వహించే స్పోర్ట్స్ డే కార్యక్రమాన్ని విద్యార్థులకు ఉపయోగకరంగా, ఆకర్షణీయంగా నిర్వహించాలన్నారు. విద్యార్థులకు యూనిఫాంల పంపిణీని వేగవంతం చేసి సెప్టెంబర్ 5లోగా జిల్లాలోని అన్ని పాఠశాలల్లో యూనిఫాంలు అందించాలన్నారు.విద్యార్థుల అవసరాల దృష్ట్యా మరుగుదొడ్ల నిర్మాణ,మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి,100 శాతం ఉత్తీర్ణత సాధించేలా పాఠశాలల వారీగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలన్నారు. ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ పాఠశాలలను తరచూ తనిఖీ చేసి, విద్యా ప్రమాణాలను పర్యవేక్షించాలన్నారు. జిల్లాలోని అన్ని కోచింగ్ సెంటర్లను ఎంఈఓలు తప్పనిసరిగా తనిఖీ చేయాలన్నారు.అలంపూర్ చౌరస్తాలోని ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు మెమోలు, టీసీలు జారీ చేయకుండా పెండింగ్‌లో ఉంచిన సమస్యను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత ఎంఈఓను ఆదేశించారు. విద్యార్థులకు మెమోలు ఇవ్వని పాఠశాల యాజమాన్యంపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల భవిష్యత్తుకు ఎలాంటి ఆటంకం కలగకుండా తక్షణమే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి విజయ లక్ష్మి,అన్ని మండలాల విద్యాధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయు పాపన్న గౌడ్ గొప్ప పోరాటయోధుడు జిల్లా కలెక్టర్ కె. హైమావతి



**సిద్ధిపేట బ్యూరో (జనంసాక్షి)**
మంగళవారం జిల్లా వెనుకబడిన అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణం లోని ఎన్సాన్ పల్లి వెళ్ళే మార్గం వద్దగల చౌరస్తా లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహనికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.సబ్బండ వర్గాలకు రాజకీయ సామాజిక సమానత్వం కోసం ఈయన చేసిన కృషి చరిత్రలో నిలి చింది. తెలంగాణ బహుజన ఆత్మగౌరవా నికి, ధీరత్వానికి ఒక ప్రతీక. నాటి కాలంలో అన్ని వర్గాలను రాజ్యాధికారంలో భాగస్వాము లను కావాలని ప్రజాస్వామ్యక స్ఫూర్తితో చేసిన పోరాటం గొప్ప విషయం. విశ్వ కీర్తి పొందిన ఆయన గొప్పదనాన్ని స్మరించుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారీ సయ్యద్ రఫీ, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, గౌడ సంఘ నాయకులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

### పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తిని

## యువత ఆదర్శంగా తీసుకోవాలి: బీజేపీ



**గద్వాల, (జనంసాక్షి):** సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం.. ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు. గద్వాల పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా బిజెపి జిల్లా పార్టీ ఆద్వర్యంలో క్రిష్ణ వేణి చౌక్ దగ్గర ఉన్న ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించిన బిజెపి నాయకులు...ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ..బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ధైర్యసాహసాలు, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు యువత ఐక్యంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన చూపిన ధైర్యం, సమాజం కోసం చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, మాజీ బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేస్వర రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్, కౌన్సిలర్లు శాలన్న, చంద్రశేఖర్, రాష్ట్ర ఓబీసీ మోర్చాకార్యవర్గ సభ్యులు అనిల్ బిజెపి సీనియర్ నాయకులు తులసి గౌడ్, సందీప్ గౌడ్,మధుగౌడ్, రఘుగౌడ్, నల్లారెడ్డి, శ్రీమన్నారాయణ, శంకర్,బిజెవైఎం నాయకులు పాండు, మోహన్ రెడ్డి,సతీష్,రమేష్, పవన్ ,బజరంగ్ భాస్కర్,మహిల మోర్చా భారతి తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి కాంగ్రెస్‌లో ముదిరిన విభేదాలు

**'బీఆర్ఎస్ నేతల కోసం పనిచేస్తున్నది ఎవరు?'**
వనపర్తి, పెబ్బేరు, ఘనపూర్, గోపాల్‌పేట ప్రాంతాల్లో కొంతమంది బీఆర్ఎస్ నాయకులకు చిన్నారెడ్డి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మేఘారెడ్డి ఆరోపించారు. వారి పనుల కోసం అధికారులకు ఫోన్లు చేయడం, బిల్లులు ఇప్పించడం, వారిని వెంట పెట్టుకుని తిరగడం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకుల కోసం పనిచేస్తున్న వారు కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే నైతిక హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. చిన్నారెడ్డి ఎవరికి అనుకూలంగా పనిచేస్తున్నారో తేల్చేందుకు ఇంటెలిజెన్స్ విచారణ కోరుతూ ముఖ్యమంత్రికి లేఖ రాస్తానని తెలిపారు. ఏఐసీసీ, టీపీసీసీ, పార్టీ క్రమశిక్షణ కమిటీకి కూడా ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.

**'వనపర్తికి వచ్చి గాడిదలు కాయడానికి వస్తున్నారా?'**
2014లో చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలను మేఘారెడ్డి ప్రస్తావించారు. అప్పట్లో వనపర్తికి రావద్దంటూ నిరంజన్‌రెడ్డిని ఉద్దేశించి చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలను గుర్తుచేస్తూ, ఇప్పుడు అదే ప్రశ్నను తాను చిన్నారెడ్డిని అడుగుతున్నానని అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రోటోకాల్‌ను తానే చూసుకుంటానని, చిన్నారెడ్డి ఎందుకు జోక్యం చేసుకుంటున్నారని ప్రశ్నించారు.

**వారం రోజుల్లో చర్యలు లేకుంటే గాంధీభవన్ ముట్టడి...**
చిన్నారెడ్డిని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కోరుతూ సంతకాలు సేకరించినట్లు మేఘారెడ్డి తెలిపారు. వారం రోజుల్లో పార్టీ అధిష్ఠానం చర్యలు తీసుకోకపోతే గాంధీభవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

**ఫిర్యాదుపై టీపీసీసీ అధ్యక్షుడి సానుకూల స్పందన...**
చిన్నారెడ్డి వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లోని గాంధీభవన్‌కు చేరుకున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌ను కలిసి తమ అభ్యంతరాలను తెలియజేశారు. ఫిర్యాదుపై సానుకూలంగా స్పందించిన టీపీసీసీ అధ్యక్షుడు.. చిన్నారెడ్డి వ్యాఖ్యలపై విచారణ చేపట్టి, పార్టీ పెద్దలతో చర్చించిన అనంతరం అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.

**బహిర్గతమైన అంతర్గత విభేదాలు...**
వనపర్తి కాంగ్రెస్‌లో చిన్నారెడ్డి, మేఘారెడ్డి వర్గాల మధ్య కొంతకాలంగా విభేదాలు కొనసాగుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తొలుత చిన్నారెడ్డికి కాంగ్రెస్ టికెట్ ప్రకటించి, అనంతరం తూడి మేఘారెడ్డికి మార్చిన విషయం అప్పట్లో చర్చనీయాంశమైంది. తాజాగా టికెట్ మార్పు, అభివృద్ధి పనులు, పార్టీ వ్యవహారాల్లో ఆధిపత్యం తదితర అంశాలపై ఇరువర్గాల మధ్య తీవ్ర విమర్శలు, ప్రతి విమర్శలు చోటుచేసుకోవడం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. ఇద్దరు కీలక నాయకుల మధ్య వివాదం ఇప్పుడు పార్టీ క్రమశిక్షణ అంశంగా గాంధీభవన్‌కు చేరడంతో కాంగ్రెస్ అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

- **నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్**



**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 18 (జనంసాక్షి):** సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. అన్యాయం, దోపిడీ, అసమానతలకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం సమాజానికి చిరస్మరణీయమని పేర్కొన్నారు.మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం ధైర్యంగా పోరాడిన మహనీయుడని కొనియాడారు. సమాజంలో నెలకొన్న అసమానతలు, దోపిడీ, అన్యాయాలకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం నేటికీ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తోందన్నారు.
సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు, హక్కులు లభించేలా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కేవలం జయంతి వేడుకలకే పరిమితం చేయకుండా, ఆయన చూపిన సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం వంటి విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని అన్నారు. సమాజంలో వివక్షకు తావులేకుండా అన్ని వర్గాల ప్రజలు పరస్పర సహకారంతో ముందుకు సాగినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.వెనుకబడిన తరగతుల సంక్షేమం, విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల హక్కులు, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన కృషి, ఆయన ఆశయాలు నేటి తరానికి తెలిసేలా కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, బీసీ సంక్షేమ శాఖ సహాయ అధికారి శ్రీరాములు, వివిధ శాఖల జిల్లా అధికారులు, గౌడ కుల సంఘాల నాయకులు, ఇతర ప్రముఖులు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘనంగా నివాళులర్పించారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం

- **మాజీ శాసనసభ్యులు మర్రి జనార్ధన్ రెడ్డి**

**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 18 (జనంసాక్షి):**
తెలంగాణ గడ్డపై అణగారిన వర్గాల ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మాజీ శాసనసభ్యులు మర్రి జనార్ధన్ రెడ్డి కొనియాడారు. మొగలాయి పాలకుల దౌర్జన్యాలను, అణచివేతను ధైర్యంగా ఎదురించి తెలంగాణ ప్రాంత ప్రజలకు అండగా నిలిచిన వీరుడు పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చేసిన పోరాటాలను స్మరించుకుంటూ ఆయన సేవలను కొనియాడారు.
ఈ సందర్భంగా మర్రి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. తన కాలంలోనే సామాజిక అసమానతలను, దోపిడీని, అణచివేతను ప్రశ్నించి సామాన్య ప్రజల ఆత్మగౌరవం కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప పోరాటం చేశారని అన్నారు. అణగారిన వర్గాలకు అండగా నిలిచి, పేదలు, సామాన్య ప్రజల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.
పాపన్న గౌడ్ కేవలం ఒక యోధుడిగానే కాకుండా సామాజిక మార్పు కోసం కృషి చేసిన నాయకుడిగా తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు. ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తూ అన్యాయం, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.సామాజిక సమానత్వం, ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం పాపన్న గౌడ్ చేసిన పోరాటాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని మర్రి జనార్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన చూపిన ధైర్యం, తెగువ, పోరాట పటిమ, ప్రజల పట్ల నిబద్ధతను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా స్వీకరించాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ చరిత్రలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటానికి ప్రత్యేకమైన స్థానం ఉందని, ఆయన చరిత్రను, ఆశయాలను భావితరాలకు పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన కలలు కన్న సమాజ నిర్మాణానికి ప్రతి



ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు.

# కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను రద్దు చేస్తే పోరాటం ఉధృతం

- తులం బంగారం హామీ నుంచి తప్పించుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోంది
- బీఆర్ఎస్ కదనభేరికి భారీగా తరలివచ్చిన మహిళలు.. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి





**వనపర్తి బ్యూరో, ఆగస్టు 18 (జనంసాక్షి):** ఆడబిడ్డల ఆర్థిక భరోసా, ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి హెచ్చరించారు. పథకాల కొనసాగింపును డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని బస్ డిపో రోడ్డు లో మంగళవారం నిర్వహించిన 'కదనభేరి' నిరసన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.

**'తులం బంగారం హామీ నుంచి తప్పించుకునేందుకే కుట్ర'...**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీల్లో భాగంగా కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని ప్రకటించిందని నిరంజన్‌రెడ్డి అన్నారు. మహిళల నుంచి వస్తున్న నిరసనను ఎదుర్కోలేక ప్రభుత్వం హైకోర్టులో దాఖలైన కేసులకు కౌంటర్ దాఖలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

2014లో రూ.51,116తో ప్రారంభమైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల సాయాన్ని కేసీఆర్ ప్రభుత్వం రూ.1,00,116కు పెంచిందని తెలిపారు. 2014 నుంచి 2023 వరకు సుమారు 13.50 లక్షల మంది లబ్ధిదారులకు రూ.14 వేల కోట్ల మేర సాయం అందించినట్లు పేర్కొన్నారు. కరోనా సమయంలోనూ సంక్షేమ పథకాలను కొనసాగించడంతో పాటు మహిళలకు కేసీఆర్ కిట్ అందించామని గుర్తుచేశారు.

**'పథకాలను కొనసాగించాలి'...**

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కొనసాగించడంతో పాటు కేసీఆర్ కిట్, రైతుబీమా వంటి పథకాలను పునరుద్ధరించాలని నిరంజన్‌రెడ్డి డిమాండ్ చేశారు. పథకాలను దశలవారీగా తగ్గించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. 2024-25లో 1.58 లక్షల మందికి, 2025-26లో కేవలం 86 వేల మందికి మాత్రమే పథకాల ప్రయోజనం అందించారని విమర్శించారు.

**'ఆసరా పింఛన్ల హామీ ఏమైంది?'...**

అధికారంలోకి వచ్చిన వెంటనే ఆసరా పింఛన్లను రూ.4,000కు, దివ్యాంగుల పింఛన్లను రూ.6,000కు పెంచుతామని, ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని నిరంజన్‌రెడ్డి అన్నారు. ఆ హామీల అమలుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు పథకాలు అమలు చేస్తే ఇప్పటివరకు బకాయిలుగా ఉన్న మొత్తాన్ని కూడా చెల్లించాలని కోరారు.

**'కేసీఆర్ పాలనలో సంక్షేమం.. కాంగ్రెస్ పాలనలో విధ్వంసం'...**

కేసీఆర్ పాలనలో వృద్ధులు, దివ్యాంగులు సహా 44 లక్షల మందికి పింఛన్లు అందించామని నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. దివ్యాంగులకు రూ.4,000, ఒంటరి మహిళలకు రూ.2,000 పింఛన్ అందించినట్లు తెలిపారు. ప్రజలకు అనేక హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, వాటిని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.

**సాగునీటి విషయంలో ప్రభుత్వంపై విమర్శలు...**

సాగునీటి విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను విస్మరిస్తోందని నిరంజన్‌రెడ్డి ఆరోపించారు. శ్రీశైలం ప్రాజెక్టులో నీటి లభ్యతను సమర్థంగా వినియోగిస్తే యాసంగి, వానాకాలం పంటలకు సాగునీరు అందించవచ్చని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును నిర్లక్ష్యం చేస్తే ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

పోతిరెడ్డిపాడు సందర్శనకు వెళ్లిన తమను ఆంధ్రప్రదేశ్ పోలీసులు అడ్డుకోవడాన్ని ఆయన తప్పుబట్టారు. తెలంగాణ హక్కులను కాపాడేందుకు ప్రజలు, రాజకీయ పార్టీలు ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు.

**'నిరసనలకు అనుమతి నిరాకరించడం సరికాదు'...**

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తూ నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని నిరంజన్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసనకు స్థానిక పోలీసులు అనుమతి నిరాకరించడం సరికాదన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు.

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించేందుకు ప్రజలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ 'కదనభేరి' కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి, కె. మాణిక్యం, వెంకట్‌సాగర్ తదితర నాయకులు, మహిళా సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు స్థిరమైన ఆదాయం కల్పించేందుకు సోలార్ ప్లాంట్

- ప్రభుత్వ స్థలాన్ని ఎంపిక చేయాలని అధికారులకు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆదేశం



**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 18 (జనంసాక్షి):** కొల్లాపూర్ నియోజకవర్గంలోని మహిళా సంఘాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడంతో పాటు, వారికి స్థిరమైన ఆదాయ వనరులు, స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించే లక్ష్యంతో మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రభుత్వ స్థలాన్ని ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ రెవెన్యూ, ఐకేపీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కొల్లాపూర్ మండలం మాచినేనిపల్లి గ్రామ శివారులో మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలాన్ని కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 119లో ఉన్న సుమారు 8 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు ఆ స్థలం ఎంతవరకు అనుకూలంగా ఉంటుందనే అంశంపై అధికారులతో చర్చించారు.



ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, స్థల స్వరూపం, రహదారి సౌకర్యం, విద్యుత్ ప్రసారానికి ఉన్న అవకాశాలు తదితర అంశాలపై కలెక్టర్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సోలార్ ప్లాంట్ నిర్మాణానికి అవసరమైన సాంకేతిక, ఆర్థిక అంశాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, సాధ్యాసాధ్యాలను అంచనా వేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులను ఆర్థికంగా స్వావలంబన దిశగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా వారికి స్థిరమైన ఆదాయ వనరు సమకూరే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల ప్లాంట్ ఏర్పాటుకు అన్ని విధాలా అనుకూలమైన ప్రభుత్వ స్థలాన్ని సమగ్రంగా పరిశీలించి ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. సాంప్రదాయ ఇంధన వనరులకు ప్రత్యామ్నాయంగా సౌర విద్యుత్ వినియోగాన్ని పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతిపాదిత సోలార్ విద్యుత్ ప్లాంట్‌కు సంబంధించి సాంకేతికంగా, ఆర్థికంగా సాధ్యాసాధ్యాలను అంచనా వేసి సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ స్థల ఎంపిక, మౌలిక సదుపాయాలు, రహదారి సౌకర్యం, విద్యుత్ ప్రసారం తదితర అంశాలపై పూర్తి వివరాలతో ప్రతిపాదన రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కలెక్టర్ వెంట కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, ఎంపీడీవో, ఐకేపీ అధికారులు, రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం చిరస్మరణీయం

- జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను



**నారాయణపేట జిల్లా బ్యూరో ఆగస్టు18(జనంసాక్షి):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాజిక న్యాయం, సమానత్వం కోసం చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని నారాయణపేట జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను అన్నారు. మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శప్రాయ మన్నారు. సమాజంలో ప్రతిఒక్కరికీ సమాన అవకాశాలు, గౌరవం కల్పించే దిశగా ప్రభుత్వాలు చేప డుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాపన్న గౌడ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గీతా సంఘం నాయకులు రఘురామయ్యగౌడ్, శ్యామ్ సుందర్ గౌడ్, గురునాథ్ రెడ్డి, జగదీష్ గౌడ్, చంద్ర శేఖర్ గౌడ్, భరత్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌పై అపోహలు వద్దు

- పేదల పథకాలు కొనసాగుతాయి.. దుష్ప్రచారం నమ్మొద్దు: సర్పంచ్ బి. రాజ్‌కుమార్



**కోహీర్, ఆగస్టు 18, (జనంసాక్షి):** కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేస్తుందంటూ బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని కోహీర్ మండలం మనియర్‌పల్లి గ్రామ సర్పంచ్ బి.రాజ్‌కుమార్ తీవ్రంగా ఖండించారు. ఇది రాజకీయ ఉద్దేశంతో చేస్తున్న దుష్ప్రచారమేనని ఆయన పేర్కొన్నారు. పథకాల అమలుపై అనుమానాలు వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడుతున్న నేపథ్యంలో ప్రజల్లో గందరగోళం నెలకొనకుండా వాస్తవాలను వివరించాల్సిన అవసరం ఉందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తుందని బి. రాజ్‌కుమార్ తెలిపారు.

# కార్మిక హక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటాలే మార్గం - సీఐటీయూ

- మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ
- అధ్యక్షుడిగా బంగారు నర్సింగరావు, ప్రధాన కార్యదర్శిగా బోడ వెంకటేష్

**కీసర, ఆగష్టు 18 (జనంసాక్షి):** కార్మికుల సమస్యలకు ఐక్య పోరాటాలే పరిష్కార మార్గమని సిఐటియు నాయకులు బంగారు నర్సింగ్ రావు పేర్కొన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) కీసర సర్కిల్-01 పరిధిలోని దమ్మాయిగూడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో అధ్యక్షుడిగా బంగారు నర్సింగరావు, ప్రధాన కార్యదర్శిగా బోడ వెంకటేష్ ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక హక్కులు, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని విమర్శించారు. కార్మికుల సమస్యలకు ఐక్య పోరాటాలే పరిష్కార మార్గమని పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకునేలా దేశవ్యాప్తంగా కార్మిక ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక హక్కులు, సంక్షేమ చట్టాలను కాపాడుకోవాలంటే సంఘటిత





శక్తితో ముందుకు సాగాలని సూచించారు.

**నూతన కమిటీ సభ్యులు :**

వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దప్పు కృష్ణ, అధ్యక్షుడిగా బంగారు నర్సింగరావు, ఉపాధ్యక్షులుగా ముక్కెర కృష్ణ, సి. వీరేష్, కోటపల్లి లావణ్య, గడ్డం అశోక్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా బోడ వెంకటేష్, సహాయ కార్యదర్శులుగా ఎడవట్ల దేవేందర్, మాసపాక యాదమ్మ, మడిపడిగె దశరథ్, మాసపాక పరుశురాం ఎన్నికయ్యారు. కోశాధికారిగా మోత్కుపల్లి రాములమ్మ, సంయుక్త కార్యదర్శులుగా కొలిపాక భిక్షపతి, మోత్కుపల్లి రవి, మునిగడప జయమ్మ, సుగుణలను తదితరులు ఎన్నుకున్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనలో టీయూడబ్ల్యూజే ముందుంటుంది

- మారుతి సాగర్
- పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాన్ని డిమాండ్
- అవసరమైతే సచివాలయ ముట్టడికి హెచ్చరిక

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 18 (జనంసాక్షి):** జర్నలిస్టుల హక్కుల సాధన, సంక్షేమం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (టీయూడబ్ల్యూజే) ఎప్పుడూ ముందుంటుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ స్పష్టం చేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లా ప్రెస్ క్లబ్‌ను మర్యాదపూర్వకంగా సందర్శించిన ఆయన, జిల్లా మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ నిర్వహించారు.

ఈ సందర్భంగా మారుతి సాగర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అందించడంతో పాటు జిల్లా, మండల కేంద్రాల్లోని ప్రెస్ క్లబ్‌లకు సొంత భవనాల నిర్మాణం కోసం ప్రభుత్వం స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.

అధికారంలోకి వచ్చిన వెంటనే జర్నలిస్టుల సంక్షేమ నిధికి రూ.250 కోట్లు కేటాయిస్తామని ప్రస్తుత ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, అయితే ఇప్పటి వరకు ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోకపోతే వచ్చే నెలలో సచివాలయాన్ని ముట్టడించే కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు.




అంతకుముందు జిల్లా ప్రెస్ క్లబ్ కార్యవర్గం మారుతి సాగర్‌ను ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు కోల వెంకటేశ్వర్లు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు రామారావు, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు కే. రవిచంద్ర, జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రవీందర్, కార్యవర్గ సభ్యులు కృష్ణ, రవికిరణ్, బాల్‌రెడ్డి, భూపాల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలు స్ఫూర్తిదాయకం



- అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి
- కలెక్టరేట్‌లో 376వ జయంతి వేడుకలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 18 (జనంసాక్షి):** ప్రజల హక్కుల కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని నివాళులర్పించారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం మీటింగ్ హాల్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి, సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి పాపన్న చేసిన కృషి చిరస్మరణీయమని ఆయన పేర్కొన్నారు. మహనీయుల జీవితాలు యువతకు ఆదర్శంగా నిలుస్తాయని, వారి ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ఆర్.ఎస్.చంద్రావతి, జి.వినోద్ కుమార్, సాంబశివరావు, రేణుక దేవి, కే.వి.వి. సీతారాం, గంగాధర్, రవీందర్, యాసిన్ అలీతో పాటు కలెక్టరేట్, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# 22ఏ పెండింగ్ దరఖాస్తుల క్లియరెన్స్ వేగవంతం చేయాలి: కలెక్టర్ మను చౌదరి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 18 (జనంసాక్షి):** 22ఏ నిషేధిత భూముల జాబితాలో పొరపాటున చేర్చిన ప్రైవేట్ భూముల ఆస్తుల క్లియరెన్స్ కోసం ప్రభుత్వం జారీ చేసిన జీవో-335ను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన నేపథ్యంలో, వాటికి సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అధికారులను ఆదేశించారు.



మంగళవారం అల్వాల్‌లోని వల్లభ్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, 22ఏ కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల క్లియరెన్స్ ప్రక్రియను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న జీవోలను పరిశీలించి, వాటి ఆధారంగా పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన క్లియర్ చేయాలని సూచించారు. సాధ్యమైనంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

లింక్ డాక్యుమెంట్ల ఆధారంగా దరఖాస్తులను ధృవీకరించి, ముఖ్యంగా యూఎల్‌సీ (అర్బన్ ల్యాండ్ సీలింగ్) కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. యూఎల్‌సీ కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వేగంగా పరిష్కరించి, జాబితా నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఆన్‌లైన్‌లో దరఖాస్తుల క్లియరెన్స్ ప్రక్రియను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎన్ని పరిష్కరించబడ్డాయి, ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఆర్డీవో శ్యాంప్రకాష్, అల్వాల్ తహసీల్దార్ రాములు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.